RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 101 పేజీలు - 08 సోమవారం 09 మార్చి 2026

## తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ....

- పి.సైదులు ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక





- దేశంలో ఇంకా వివక్ష కొనసాగుతోంది అతివల నైపుణ్యాలను గుర్తించండి
- త్వరలో కాలేజీ అమ్మాయిలకు ఈవీ స్కూటీలు
- జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలపై త్వరలో శుభవార్త
- మూసీ ప్రక్షాళనను అడ్డుకుంటున్న బీఆర్ఎస్, బీజేపీ
- దానికి రాజకీయ రంగు పులిమి సానుభూతి పొందుతున్న ప్రతిపక్షాలు : అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి

# మహిళలకు గుర్తింపు కరువు

**తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి 08:** మనదేశంలోని మహిళలకు, వారి శ్రమకు గుర్తింపు కరువైందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. వారిపై ఇంకా వివక్ష కొనసాగటం శోచనీయమని అన్నారు. అమెరికాలోనూ వివక్ష ఉందనీ, అయితే అక్కడ కష్టపడే వారికి గుర్తింపు ఉంటుందని తెలిపారు. మన దేశంలో కూడా అదే రకమైన గుర్తింపును మహిళలు కోరుకుంటున్నారని చెప్పారు. మహిళా జర్నలిస్టులు చెడును నియంత్రించడంలో తగిన పాత్ర పోషిస్తారనీ, సమాజం వారిని విశ్వసిస్తుందని తెలిపారు. ప్రపంచ చరిత్రను ఒకసారి పరిశీలిస్తే... మహిళలు ఆర్థికంగా ఎదిగి న దేశాలే అభివృద్ధి సాధించాయని చెప్పారు. కానీ ఇండియాలో అందుకు భిన్నంగా పరిస్థితులు ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వం తరపున ఒక వ్యవస్థగా మహిళలకు సమున్నత స్థానం కల్పిస్తున్నామని సంతృప్తిని వ్యక్తం చేశారు. మహిళల్లోని నైపుణ్యాలను గుర్తించి, ప్రోత్స హించాలంటూ సంస్థలకు, కంపెనీలకు సూచించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం హైదరాబాద్‌లోని మిగతా2లో...



## ఫైనల్‌లో టీమిండియా
# అఖండ విజయం

**తొలి అక్షరం/హైదరాబాద్, మార్చి 08:** గుజరాత్‌లోని అహ్మదాబాద్ వేదికగా టీమిండియా హిస్టరీని డిఫిట్ చేసి చరిత్రను తిరగరాసింది. డిపెండింగ్ చాంపియన్ హోదాలో వరుసగా రెండో సారి టీ20 వరల్డ్ కప్‌ను కైవసం చేసుకుంది. తుది పోరులో 96 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. టీ20 మెగా టోర్నిలో మొత్తం మూడు సార్లు ట్రోఫిని కైవసం చేసుకొని చరిత్ర సృష్టించింది. ఈ విక్టరీతో ఎంఎస్ ధోని, రోహిత్ శర్మలతో పాటు సూర్యకుమార్ కూడా చరిత్ర పుట్టల్లోకి ఎక్కాడు. తొలుత బ్యాటింగ్ చేసిన టీమిండియా 20 ఓవర్లకుగాను 5 వికెట్లు కోల్పోయి 255 పరుగులు చేసింది. కివీస్ బౌలర్లు నీషమ్ 3, రచిన్ రవీంద్ర ఒక వికెట్ తీశారు.ఆ తర్వాత లక్ష్య ఛేదనకు దిగిన న్యూజిలాండ్ నిర్దేశించిన లక్ష్యాన్ని 159 పరుగులకు ఆలౌట్ అయింది. కివీస్ బౌలర్లు సిపెర్ట్(52) అర్ధ సెంచరీతో చెలరేగాడు. అలెన్(9), రచిన్ రవీంద్ర(1), ఫిలిప్స్(5), చాంప్‌మన్(3) దారుణంగా విఫలమైయ్యారు. మిగతా2లో...

## నేటి నుంచి రెండో విడత పార్లమెంట్ బడ్జెట్
# సమావేశాలు

- స్పీకర్‌పై అవిశ్వాస తీర్మానం చర్చ
- విప్ జారీ చేసిన అధికార, ప్రతిపక్షాలు



**తొలి అక్షరం/న్యూఢిల్లీ, మార్చి 08:** నేటి నుంచి (సోమవారం) నుంచి ప్రారంభం కానున్న పార్లమెం ట్ రెండో విడత బడ్జెట్ సమావేశాలు హాట్ హాట్ గా కొనసాగనున్నాయి. ఏప్రిల్ 2 వరకు నిర్వహించనున్న ఈ సమావేశాలు పండుగలు, సెల వుల కారణంగా కేవలం 17 రోజులు మాత్రమే నిర్వహించే అవకాశం ఉంది. ఎజెండాలోని మొదటి అంశంగా లోకసభ స్పీకర్‌పై ప్రతిపక్షాలు పెట్టిన అవిశ్వాస తీర్మానం సహా కీలక అంశాలపై చర్చలు జరగనున్నట్టు సమాచారం. ఈ నేపథ్యంలో ఎంపీలందరూ సభా కార్యక్రమాలకు మిగతా2లో...

# గల్ఫ్‌లో టెన్షన్..టెన్షన్

- వార్ ఉద్రిక్తతలతో స్వదేశానికి 52 వేల మంది



**తొలి అక్షరం/ముంబయి,మార్చి 08:** అమెరికా, ఇజ్రాయిల్ దాడులు.. ఇరాన్ ప్రతిదాడుల తో పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అమెరికా స్థావరాలపై దాడుల పేరిట యూఏఈ, సౌదీ అరేబి యా, కువైట్, బహ్రెయిన్ మిగతా2లో...



## సామాన్యుడిపై ప్రత్యక్ష దాడి

- గ్యాస్ ధరల పెంపుపై ఐద్వా ఆందోళన
- అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా
- దేశవ్యాప్త నిరసనలకు పిలుపు

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, మార్చి 08:** గ్యాస్ సిలిండర్ల ధరల పెంపును ఉపసంహరించుకోవాలని ఐద్వా అఖిల భారత అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పీకే టీచర్, కనినికా ఘోష్ డిమాండ్ చేశారు. అంతర్జాతీయ మహిళా మిగతా2లో...

## 30 నెలల్లో పాలమూరు-రంగారెడ్డి
# పూర్తి చేస్తాం

- రాష్ట్ర వ్యాప్తంగా భూ సేకరణకు రూ.5 వేల కోట్లు కేటాయిస్తాం
- బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేసింది
- నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి



**తొలి అక్షరం/హైదరాబాద్, మార్చి 08:** పాలమూరు -రంగారెడ్డి ప్రాజెక్ట్‌ను 30నెలల వ్యవధిలో పూర్తి చేస్తామని రాష్ట్ర నీటిపారుదల శాఖామంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం హైదరాబాద్‌లోని ఎర్రమంజిల్ జలసౌధలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా సాగునీటి ప్రాజెక్ట్‌లపై మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరిలతో కలిసి ఆయన సమీక్ష నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ నీటి పారుదల రంగాన్ని నిర్వీర్యం చేసిందని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారం చేపట్టిన రెండేండ్లలోనే ప్రాధాన్యతా క్రమంలో ప్రాజెక్ట్‌లను పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టిందని వివరించారు. ఈ క్రమంలోనే రాష్ట్ర వ్యాప్తంగా నిర్మాణంలో ఉన్న ప్రాజెక్ట్‌లకు అవసరమైన భూసేకరణ, పునరావాస పనులకు గాను (జూన్ 2 నాటికి) రూ.5వేల కోట్లు విడుదల చేయాలని నిర్ణయించినట్టు వెల్లడించారు. రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత కృష్ణా, గోదావరి రెండు బేసిన్లలో ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో అత్యధిక వరి పండిందన్నారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్‌ను 90 శాతం పూర్తి చేశామంటూ గత పాలకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. రూ.55 వేల కోట్ల ప్రాజెక్ట్‌లో రూ.27 వేల కోట్లు ఖర్చు చేస్తే అది 90 శాతం పూర్తయినట్టు ఎలా అవుతుందని ప్రశ్నించారు. వారి హయాంలో నే పాలమూరు అంచనాలను రూ.84 వేల కోట్లకు పెంచారని మండిపడ్డారు. రూ.27 వేల కోట్లు ఖర్చు చేసి ఒక్క ఎకరానికి నీరివ్వలేదని ఆరోపించారు. పాలమూరు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌లో ఆఫ్‌టేక్ పాయింట్‌ను జూరాల నుంచి శ్రీశైలానికి మార్చడం వల్ల లిఫ్ట్ ఖర్చులు పెరిగి రాష్ట్రానికి నష్టం జరిగిందన్నారు.ఇదే తరహాలో కాళేశ్వరం లిఫ్ట్ ఎత్తిపోతల మిగతా2లో...

# అసెంబ్లీ 10 రోజులే

- ఐదు రోజులు పబ్లిక్, మరొకటి ఐచ్ఛిక సెలవులు
- ప్రభావితం కానున్న సమావేశాలు




# సింగరేణిలో టెండర్ల దందా బట్టబయలు

- నెగెటివ్ బిడ్‌తో బయటపడ్డ కాంగ్రెస్ అసలు రంగు
- సింగరేణి లాభాలకు గండి... కార్మికుల బోనస్‌కు కోత పెట్టే కుట్ర : మాజీమంత్రి హరీశ్‌రావు



**తొలి అక్షరం/హైదరాబాద్, మార్చి 08:** సింగరేణిలో టెండర్ల దందా బట్టబయలైందని బీఆర్ఎస్ఎల్పీ ఉపనేత, మాజీమంత్రి తన్నీరు హరీశ్‌రావు విమర్శించారు. బీఆర్ఎస్ పోరాటంతో కాంగ్రెస్ సిండికేట్ బద్ధలైందని ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. -12 శాతం నెగెటివ్ బిడ్‌తో కాంగ్రెస్ అసలు రంగు బయటపడిందని పేర్కొన్నారు. కమీషన్ల కోసమే మిగతా2లో...

## ఏఐను సమర్థవంతంగా
# వినియోగించాలి

- పోలీసు శాఖకు రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పిలుపు



**తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి 08:** కాలానుగుణంగా నేర పరిశోధనలో అత్యాధునిక కృత్రిమ మేధ (ఏఐ) సాంకేతికతను సమర్థంగా వినియోగించుకోవాలని ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు రాష్ట్ర పోలీసులకు సూచించారు. ఆదివారం తెలంగాణ పోలీస్ అకాడమీలో తెలంగాణ పోలీస్ రిట్రీట్-2026ను మంత్రి ప్రారంభించి మాట్లాడారు. తాను తొలిసారి శాసనసభ్యుడిగా ఎన్నికైన సమయంలో రాష్ట్రంలో తీవ్రవాదం విస్తృతంగా మిగతా2లో...

# మహిళలకు గుర్తింపు కరువు

(మొదటి పేజీ తరువాయి)

ప్రజా భవన్‌లో సమాచార, పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ...మహిళలకు తమ పార్టీ మొదటి నుంచి ఎనలేని గౌరవాన్ని, గుర్తింపును ఇచ్చిందన్నారు. రాష్ట్రపతి, ప్రధాని, లోక్‌సభ స్పీకర్ పదవుల్లో మహిళలను కూర్చోబెట్టిన ఘనత కాంగ్రెస్‌కే దక్కుతుందని తెలిపారు. అనేక రాష్ట్రాల్లో ముఖ్యమంత్రులుగా మహిళలకు అవకాశం కల్పించామని, ఏఐసీసీ అధ్యక్షురాలిగా కూడా మహిళలు పని చేశారని గుర్తు చేశారు. అదే స్ఫూర్తితో రాష్ట్ర ప్రభుత్వంలో మహిళలకు తగిన గుర్తింపును ఇస్తున్నట్టు చెప్పారు. మంత్రుల నుంచి మొదలుకుని వివిధ శాఖల్లో ప్రత్యేక అధికారులుగా మహిళలనే నియమించామని వివరించారు. ఏసీబీ, విజిలెన్స్ లాంటి ముఖ్య విభాగాలతోపాటు ఎప్పుడూ పురుషులే ఉండే ఎస్ఐబీలో ఒక మహిళా అధికారికి అవకాశమిస్తే 700 మంది నక్సలైట్లు లొంగిపోయేలా ఆమె ప్రతిభ చూపించారని ప్రశంసించారు. అవకాశమిస్తే మహిళలు తమ శక్తి సామర్థ్యాలను నిరూపించుకుంటారనే దానికి ఇది ప్రత్యక్ష నిదర్శనమని సీఎం వ్యాఖ్యానించారు. రాష్ట్రంలోని అక్కచెల్లెండ్లకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించటంతోపాటు వెయ్యి బస్సులకు వారిని యాజమానులను చేసి కార్పొరేట్ కంపెనీ లతో మహిళలు పోటీ పడేలా ప్రోత్సహిం చామని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా పేర్కొన్నా రు. వెయ్యి మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్లకు వారిని యజమానులను చేసినట్టు చెప్పారు. మహిళా సంఘాల ఉత్పత్తులను మార్కెట్ చేసుకు నేందుకు వీలుగా హైటెక్ సిటీలో వెయ్యి కోట్ల విలువైన మూడున్నర ఎకరాల స్థలంలో 150 స్టాల్స్‌తో మహిళా శక్తి బజార్‌ను ఏర్పాటు చేశామన్నారు.రాష్ట్రాన్ని ఆర్థికంగా బలోపేతం చేయటానికి తాము నిరంతరం కృషి చేస్తున్నామని.. తమ కృషికి అందరూ సహకరించాలని సీఎం విజ్ఞప్తి చేశారు. 2047 నాటికి రాష్ట్రాన్ని 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారుస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఓఆర్ఆర్ లోపల ప్రాంతాన్ని కాలుష్యరహితంగా, జీవనయోగ్య నగరంగా మార్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. 2026 డిసెంబర్ నాటికి 2,800 ఆర్టీసీ డీజీల్ బస్సులను పూర్తిగా ఈవీలుగా మార్చబోతున్నట్టు తెలిపారు. రెండు లక్షల ఆటోలను ఈవీ కిందికి తెచ్చేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పారు. కళాశాలలకు వెళ్లే ఆడపిల్లలకు ఈవీ స్కూటీలను త్వరలోనే అందజేయబోతున్నామని వెల్లడించారు. హైదరాబాద్‌లో ప్రస్తుతమున్న ఎస్టీపీలు సరిపోవడం లేదని సీఎం తెలిపారు. చెత్త ఎత్తివేయడం, మూసీ ప్రక్షాళన, దోమల నియంత్రణ తదితర సమస్యలకు ఎలాంటి కార్యాచరణ అవసరమో చెప్పాలని మేధావులు, జర్నలిస్టులను కోరారు. సబర్మతీ, గంగానదిని ప్రక్షాళన చేసినప్పుడు మూసీ నదిని ఎందుకు ప్రక్షాళన చేయకూడదని ప్రశ్నించారు. నగరంలోని ఏడెకరాల్లో ఉన్న ఒక అపార్ట్‌మెంట్‌లో 50 శాతానికి పైగా బఫర్ జోన్‌లో ఉందని గుర్తు చేశారు. అయితే అక్కడి కొనుగోలుదారులు బాధితులుగా మారకుండా వారికి ప్రత్యామ్నయ స్థలంతోపాటు భవన నిర్మాణ ఖర్చులు ఇచ్చేందుకు ప్రభుత్వం ముందుకొచ్చిందని గుర్తుచేశారు. ఈ వాస్తవాన్ని విస్మరించిన ప్రతిపక్షాలు సానుభూతి కోసం రాజకీ యాలు చేస్తు న్నాయని విమర్శించారు. ఎస్టీపీ రూల్స్‌ను తాను కూడా మార్చలేనని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. కేంద్ర మంత్రులు, ప్రతిపక్ష పార్టీలు ప్రభుత్వంతో చర్చించకుండా, వారు గతంలో చేయని పనిని.. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా చేయొద్దనే దురుద్దేశంతో కుట్రలు పన్నుతున్నాయని విమర్శించారు.

# సామాన్యుడిపై ప్రత్యక్ష దాడి

(మొదటి పేజీ తరువాయి)

దినోత్సవం సందర్భంగా ఆదివారం నాడిక్కడ జంతర్ మంతర్ వద్ద ఐద్వా ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా పీకే శ్రీమతి టీచర్, కనినికా ఘోష్ మాట్లాడుతూ దేశంలోని ప్రతీ మహిళకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సాధికారతను సమర్థించే రోజని, అయితే దేశంలోని వంటగదుల్లో వాస్తవికత వేరే కథను చెబుతోందని అన్నారు. ఉపశమనం కలిగించే బదులు, గ్యాస్ ధరలను 60 శాతం పెంచి దేశంలోని మహిళలకు అణిచివేత, ఆర్థిక భారం రూపంలో 'బహుమతి' ఇచ్చారని విమర్శించారు. ఉజ్వల వంటి సంక్షేమ పథకాల విజయాన్ని కేంద్రం ప్రచారం చేస్తున్నప్పటికీ, ధరల పెంపు ఆ పేద లబ్దిదారులనూ వదిలిపెట్టదని అన్నారు. సబ్సిడీ లేని ఎల్పీజీ ఒకే ఏడాదిలో రూ. 110 పెరిగిందని, ఈ వారం వాణిజ్య సిలిండర్ ధర రూ.114.50 పెరిగిందని తెలిపారు. ఈ 'ఇంధన ఆధారిత ద్రవ్యోల్బణం' రెండు వైపులా పదును గల కత్తి లాంటిదని విమర్శించారు. ఇది ఇంట్లో వండిన ఆహార పదార్థాల ధరను పెంచుతూ, ఇప్పటికే తగ్గిపోతున్న వాస్తవ ఆదాయాలతో కుంగిపోతున్న మధ్యతరగతి, శ్రామిక ప్రజలకు అవసరమైన వస్తువుల ధరలను పెంచుతుందన్నారు. ఈ అస్థిరతకు మూలం.. పెరుగుతున్న పశ్చిమాసియా వివాదంలో ఉందని, బ్రెంట్ ముడిచమురు ఒకేవారంలో దాదాపు 27శాతం పెరగడం, ఎల్ఎన్జీ సరఫరా అంతరాయం ఎదుర్కొంటున్నందున, ఇండియా ఇంధన భద్రత ముట్టడిలో ఉందన్నారు. అయితే, ఈ సంక్షోభం పాశ్చాత్య ఆధిపత్యానికి 'లొంగిపోవడాన్ని' ప్రతిబింబిస్తుందని విమర్శించారు. మోడీ ప్రభుత్వం ప్రజల ప్రయోజనాలను విస్మరిస్తూ ప్రపంచ ఆధిపత్య ప్రయోజనాలకు సేవ చేస్తోందని ధ్వజమెత్తారు.

# 30 నెలల్లో పాలమూరు-రంగారెడ్డి పూర్తిచేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

పథకాన్ని తుమ్మిడి హట్టి నుంచి మేడిగడ్డకు మార్చడంతో తెలంగాణకు అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. 2023 డిసెంబర్ నుంచి ఇప్పటివరకు పాలమూరు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌పై రూ.7,161 కోట్లు ఖర్చు చేసినట్టు మంత్రి తెలిపారు. ఇందులో ప్రాజెక్ట్ పనులకు రూ.6,718 కోట్లు, భూసేకరణకు రూ.284.71 కోట్లు, పునరావాసానికి రూ.63.65 కోట్లు, ఇతర ఖర్చులకు రూ.94 కోట్లు వినియోగించినట్టు వెల్లడించారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని కల్వకుర్తి, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, భీమా ప్రాజెక్టులను గత ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. 2014 జూన్ 2న ఎలా ఉన్నాయో 2024 జూన్ 2న కూడా అలాగే ఉన్నాయని చెప్పారు. ఎంత ఖర్చయినా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేసేందుకు ప్రత్యేకంగా నిధులు కేటాయించామని చెప్పారు. కల్వకుర్తికి రూ.909 కోట్లు, నెట్టెంపాడుకురూ.252 కోట్లు, భీమాకు రూ.200 కోట్లు, కోయిలసాగర్‌కు రూ.185 కోట్లు కేటాయింపులు జరిగాయని వివరించారు. **జూరాల ప్రాజెక్ట్ డీ సిల్టింగ్** జూరాల ప్రాజెక్ట్‌లో వెంటనే డీసిల్టింగ్ పనులు ప్రారంభించాలని నీటిపారుదల అధికారులకు మంత్రి సూచించారు. ప్రాజెక్ట్ రూపకల్పన సమయంలో దాని స్థూల నిల్వ సామర్థ్యం 11.94 టీఎంసీలుగా ఉండగా, మట్టిపొరలు పేరుకుపోవడం వల్ల ప్రస్తుతం 9 టీఎంసీలకు తగ్గిందని తెలిపారు. 1995లో ప్రారంభమైన ఈ ప్రాజెక్ట్‌లో గత మూడు దశాబ్దాలుగా సహజంగా పేరుకుపోయిన మట్టి కారణంగా ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రాజెక్ట్ నుంచి తవ్వి తీసే ఇసుకను గోదావరి పరివాహక ప్రాంతంలోని పనులకు ఉపయోగించే అవకాశాన్ని కూడా పరిశీలించాలని అధికారులకు సూచించారు. సమీక్షలో నీటిపారుదల శాఖ సలహాదారు ఆదిత్యాదాస్ నాథ్, నీటి పారుదల శాఖ ముఖ్య కార్యదర్శి ఈ. శ్రీధర్, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, సహాయ కార్యదర్శి కే.శ్రీనివాస్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఏఐను సమర్థవంతంగా వినియోగించాలి

(మొదటి పేజీ తరువాయి)

ఉండేదని, పోలీసు అధికారు ల అలుపెరుగని కృషి, త్యాగాలతో నేడు తీవ్రవాదం అంతమైందని పేర్కొన్నారు.భవిష్యత్తు సవాళ్లను ఎదురొనేలా పోలీసింగ్ వ్యవస్థను సిద్ధం చేయడమే ఈ రిట్రీట్ ప్రధాన ఉద్దేశమని స్పష్టంచేశారు. డీజీపీ శివధర్‌రెడ్డి మాట్లాడుతూ.. రిట్రీట్‌లో జరిగే చర్చలు వాస్తవికతకు దగ్గరగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ డీజీపీ మహేందర్‌రెడ్డి, మాజీ డీజీపీ హెచ్‌జే దొర, అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్ పాల్గొన్నారు.

## శాసనమండలిని ప్రారంభించిన సీఎం

- హాజరైన మండలి చైర్మన్, డిప్యూటీ చైర్మన్, స్పీకర్, మంత్రులు



**తొలి అక్షరం/హైదరాబాద్, మార్చి 08:** అసెంబ్లీ ప్రాంగణంలో అత్యాధునిక హంగులతో ఆధునీకరించిన శాసనమండలిని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదివారం ప్రారంభించారు. మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారుఅనంతరం మండలిలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. 1905లో నిర్మితమైన ఈ హాల్‌ను రాజస్థాన్, పర్షియన్ శైలి కళలతో నిర్మించగా, ప్రస్తుతం కొత్త హంగులతో ముస్తాబు చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అసెంబ్లీ, శాసనమండలి ఒకే ప్రాంగణంలో పనిచేసేవి. ఆ తర్వాత ఈ రెండు సభలు వేర్వేరు భవనాల్లో నిర్వహిస్తూ వచ్చారు. ఈ క్రమంలో శాసన కార్యకలాపాలు ఒకే ప్రాంతంలో ఉండాలనే లక్ష్యంతో తిరిగి దీనిని ఆధునీకరించారు.



## ట్రంప్ మూల్యం చెల్లించుకోక తప్పదు: ఖమేనీ హత్యపై ఇరాన్

**తొలి అక్షరం/టెహ్రాన్ , మార్చి 08:** ఇరాన్ సుప్రీం నేత ఆయతుల్లా అలీ ఖమేనీపై దాడి, హత్యకు అమెరికా అధ్య క్షుడు ట్రంప్ మూల్యం చెల్లించుకోక తప్పదని జాతీయ భద్రతా మండలి కార్యదర్శి అలీ లారిజాని హెచ్చ రించారు. ఖమేనీకి అత్యంత సన్నిహితుల్లో ఒకరైన ఆయన.. తమ నాయకుడి హత్యకు ప్రతీకారం తీర్చుకుంటామంటూ ఎక్స్‌లో పోస్టు పెట్టారు.'మేం ట్రంప్‌ను వదిలిపెట్టం. ఖమేనీ హత్యకు ఆయన తగిన మూల్యం చెల్లించుకోవాల్సిందే. దాడుల్లో మా నాయకుడితో సహా అనేక మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. ఇది సాధారణ విషయం కాదు. దీనికి తగిన రీతిలో మేం ప్రతీకారం తీర్చుకుంటాం' అని హెచ్చరించారు. ఈ సందర్భంగా యుద్ధం నేపథ్యంలో అనేక మంది అమెరికన్ సైనికులను తాము బంధించామని అలీ మరో పోస్టులో పేర్కొన్నారు. వారిని జైళ్లలో ఉంచినట్టు తెలిపారు. ఇరాన్ దాడుల్లో ఆరుగురు యూఎస్ సైనికులే ప్రాణాలు కోల్పోయారంటూ ట్రంప్ తప్పుదోవ పట్టించే ప్రకటనలు చేస్తున్నారని, వాస్తవానికి చాలా మందే చనిపోయారన్నారు. కొన్ని రోజుల తర్వాత ప్రమాదాలు, కల్పిత సంఘటనలతో మృతుల సంఖ్యను పెంచేస్తారని ఆరోపించారు.ప్రస్తుత పరిస్థితులపై లారిజాని స్థానిక మీడియాతో మాట్లాడుతూ.. అమెరికా, ఇజ్రాయిల్‌పై ఇరాన్ ప్రతీకార దాడులు కొనసాగుతూనే ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురోని యూఎస్ బలగాలు బందీగా తీసుకెళ్లిన విషయాన్ని ప్రస్తావించారు. వెనిజులా లో మాదిరిగా ఇరాన్‌లోనూ త్వరగా యుద్ధం ముగించేయాల నుకున్నారని.. కానీ, అది విఫలమైందని అన్నారు. అయితే, యూఎస్ సైనికులను బంధించామంటూ లారిజాని చేసిన ఆరోపణలను అమెరికా ఖండించింది. ఇవి ఆ దేశ ప్రభుత్వ అబద్ధాలు, మోసాలకు మరో నిదర్శనం అని సెంటాకామ్ ప్రతినిధి మీడియాతో అన్నారు.

## ఫైనల్‌లో టీమిండియా ఆఖండ విజయం

(మొదటి పేజీ తరువాయి)

మిచెల్ 17 నిరాశపరిచాడు. కెప్టెన్ శాంటర్న్(42) చివర వరకు క్రీజులో ఉండి ఒంటరి పోరాటం చేసినా ఫలితం దక్కలేదు. భారత్ బౌలర్లు బుమ్రా 4, అక్షర్ పటేల్ 3 వికెట్లు, వరుణ్, పాండ్యా, అభిషేక్ తలా ఒక వికెట్ తీశారు.ఫైనల్‌లో విజేత జట్టు టీమిండియాకు రూ.27.48 కోట్లు గెలుచుకుంది. రన్నరప్ టీం న్యూజిలాండ్ రూ.14.65 కోట్లు అందుకుంది. ఇక సెమీస్‌లో ఓడిన జట్లలకు రూ.7.23 కోట్లు. అలాగే 5-12 స్థానాల్లో నిలిచిన ఒక్కో టీంలకు రూ.3.48 కోట్లు. 13-20 స్థానాల్లో నిలిచిన ఒక్కో జట్టు రూ.2.28 కోట్లు అందుకోనున్నాయి. 2024లో మొత్తం ట్రోర్నీ ప్రైజ్ మనీ రూ.100 కోట్లు ఉండగా ఈసారి 2026లో రూ.120.37 కోట్లు.

## నేటి నుంచి రెండో విడత పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

(మొదటి పేజీ తరువాయి)

తప్పనిసరిగా హాజరుకావాలని ఆదేశిస్తూ బీజేపీ మూడు లైన్ల విప్ జారీ చేసింది. అలాగే ప్రతిపక్ష కాంగ్రెస్ సైతం 11వ తేదీ వరకు సభకు హాజరు కావాలని ఎంపీలకు ఇప్పటికే విప్ జారీ చేసింది. ఇతర ప్రతిపక్ష పార్టీలు కూడా విప్ జారీ చేశాయి. స్పీకర్‌పై అవిశ్వాస తీర్మానం, పశ్చిమాసియా దేశాల్లో దాడులు, ఇతర అంశాలపై అధికార పక్షాన్ని నిలదీసేందుకు కాంగ్రెస్‌తో పాటు మిగిలిన ప్రతిపక్ష పార్టీలు సిద్ధమయ్యాయి. అయితే... వెస్ట్ బెంగాల్‌లో అంతర్జాతీయ సంతల్ కాన్‌క్లేవ్ విషయంలో రాష్ట్రపతి ముర్ముకు జరిగిన అవమానం, ఏఐ సమ్మిట్‌లో యూత్ కాంగ్రెస్ నేతల అర్ధనగ్న ప్రదర్శన, ఇతర అంశాలపై విపక్షాలు టార్గెట్‌గా ఎన్డీఏ కూటమి వ్యూహాలు అమలు చేయనుంది.

## గల్ఫ్‌లో టెన్షన్..టెన్షన్

(మొదటి పేజీ తరువాయి)

దేశాలపై నా ఇరాన్ క్షిపణులు, డ్రోన్లు ప్రయోగిస్తోంది. దీంతో గల్ఫ్ దేశాల్లో నివసిస్తున్న, యుద్ధ పరిణామాల నేపథ్యంలో అక్కడ చిక్కుకుపోయిన భారత పౌరుల భద్రతపై ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ క్రమంలో ఈ నెల మొదటి వారంలో గల్ఫ్ దేశాల నుంచి 52 వేల మందికిపైగా భారతీయులు స్వదేశానికి చేరుకున్నట్టు విదేశాంగ శాఖ ప్రకటించింది. పశ్చిమాసియాలోని పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తున్నట్టు తెలిపింది. "గల్ఫ్ రీయన్‌లోని కొన్ని ప్రాంతాల నుంచి విమానాల రాకపోకలను పాక్షికంగా పునరుద్ధరించడంతో మార్చి 1 నుంచి 7 మధ్యలో 52 వేల మందికిపైగా భారతీయులు స్వదేశానికి చేరుకున్నారు. వీరిలో సుమారు 32 వేల మంది భారత విమానాల్లో ప్రయాణించారు. రానున్న రోజుల్లో మరిన్ని విమాన సర్వీసులు అందుబాటులోకి రానున్నాయి. విమాన కార్యకలాపాలు ఇంకా అందుబాటులోకి రాని దేశాల్లో ఉన్న భారత పౌరులు.. స్థానిక రాయబార కార్యాలయం లేదా కాన్సులేట్‌ను సంప్రదించాలి" అని విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది. విదేశాల్లోని భారత పౌరుల భద్రతకు ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని, సాయం అవసరమైన వారందరికీ అండగా నిలిచేందుకు స్థానిక ప్రభుత్వాలతో కలసి పనిచేస్తున్నట్టు స్పష్టం చేసింది. పశ్చిమాసియాలో ఉన్న భారత పౌరులు.. స్థానిక అధికారుల మార్గదర్శకాలను, అక్కడి భారత దౌత్య కార్యాలయాలు జారీచేసే సలహాలను పాటించాలని విదేశాంగ శాఖ సూచించింది. ఇప్పటికే అవసరమైన అడ్వైజరీలను స్థానిక భారత ఎంబసీ, కాన్సులేట్ జారీచేశాయని తెలిపింది. అత్యవసర సమయాల్లో హెల్ప్ లైన్ నంబర్లను సంప్రదించాలని తెలిపింది. అదే విధంగా విదేశాంగ శాఖ కార్యాలయంలో ఓ ప్రత్యేక కంట్రోల్ రూంను ఏర్పాటు చేసినట్టు వెల్లడించింది. సంప్రదించాల్సిన నంబర్లు 1800118797 (టోల్ ఫ్రీ), 0091 11 2301 2113, 0091 11 2301 4104, 0091 11 2301 7905.

## అసెంబ్లీ 10 రోజులే...

**తొలి అక్షరం/హైదరాబాద్, మార్చి 08:** తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు తొమ్మిది లేదా పది రోజులు మాత్రమే నడిచే అవకాశాలు ఉన్నాయి. ఈనెల 16 నుంచి ప్రారంభం కానున్న అసెంబ్లీ, మండలి సమావేశాలు 30 వరకు కొనసాగనున్నాయి. ఈ మేరకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అధ్యక్షతన గత ఫిబ్రవరి 23న జరిగిన క్యాబినెట్ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈమేరకు అసెంబ్లీ అధికార వర్గాలు సన్నాహాలు చేపట్టాయి. శాసనసభ, శాసన మండలి కార్యదర్శులు సైతం నోటిఫికేషన్ జారీచేశారు. ఈ సమావేశాల్లో ప్రభుత్వం 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుంది. మొదటి రోజు ఉదయం 11:45 గంటలకు అసెంబ్లీ, మండలినుద్దేశించి గవర్నర్ ప్రసంగించనున్నారు. ఆ మరుసటి రోజు గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరగనుంది. వార్షిక బడ్జెట్‌ను అసెంబ్లీలో ఈనెల 20న ఉపముఖ్యమంత్రి, ఆర్థికమంత్రి భట్టి విక్రమార్క మల్లు, మండలిలో మంత్రి శ్రీధర్‌బాబు ప్రవేశపెట్టనున్నారు.సమావేశాలను ప్రభావితం చేయనున్న సెలవులుఅసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఈనెల 30 వరకు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించినప్పటికి సాంకేతికంగా తొమ్మిది లేదా పది రోజులే నడిచే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈనెల 16 నుంచి సమావేశాలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో పండుగలు, ఇతరాల పేరుతో ఐదు రోజులు ప్రభుత్వ సెలవు దినాలు, మరొక రోజు ఐచ్ఛిక సెలవులు వస్తున్నాయి. ఈనెల 19న ఉగాది, 21న రంజాన్, 22న ఆదివారం, 27 శ్రీరామనవమి, 29 ఆదివారం కానున్నాయి. 17న షబ్-ఏ-ఖదర్ పేరుతో సర్కారు ఐచ్ఛిక సెలవును ఇప్పటికే ప్రకటించింది. సెలవులు, ఐచ్ఛిక సెలవు రోజుల్లో నడిపితేనే మొత్తం 15 రోజులు సమావేశాలు జరుగుతాయి. అయితే పండుగల రోజుల్లో సభలు జరగడం సాధ్యం కాకపోవచ్చు. ఒకవేళ ప్రభుత్వం భావిస్తే ఆదివారాల్లో సమావేశాలు కొనసాగించే అవకాశం ఉంది. బడ్జెట్‌ను ఎలాగూ 20న సమర్పిస్తారు కాబట్టి 21న రంజాన్‌తో పండుగ సెలవును బడ్జెట్ అధ్యయనం కోసం వాడుకోవచ్చు. మరుసటి రోజు 22 ఆదివారం కానుంది. ఆరోజు సెలవుగా పరిగణిస్తారా? లేక సభలను కొనసాగిస్తారా ? అనేది అసెంబ్లీ బీఏసీలో నిర్ణయించనున్నారు. ఒకవేళ సభను నిర్వహించాలని భావిస్తే 10 రోజులు నడిచే అవకాశం ఉంది. లేకపోతే ఆరోజును సెలవుగా పరిగణిస్తే సమావేశాలు తొమ్మిది రోజులే జరగనున్నాయి. ఈ మేరకు సెలవులు అసెంబ్లీ సమావేశాలను ప్రభావితం చేయనున్నాయి.**జిష్ణు దేవ్ వర్మనా..శివప్రతాప్ శుక్లానా !** ప్రస్తుత గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను కేంద్ర ప్రభుత్వం మహారాష్ట్రకు బదిలీ చేసింది. ఆయన స్థానంలో గవర్నర్‌గా శివప్రతాప్ శుక్లా నియమితులయారు. జిష్టుదేవ్ వర్మ ఈలోపు రిలీవ్ అయితే శివప్రతాప్ శుక్లాకు ఉభయసభలను ఉద్దేశించి మాట్లాడే అవకాశాలు ఉంటాయి.

## సింగరేణిలో టెండర్ల దందా బట్టబయలు

(మొదటి పేజీ తరువాయి)

శ్రీరాంపూర్ టెండర్ ఫైనాన్షియల్ బిడ్‌ను ఏడుసార్లు వాయిదా వేసినట్టు బీఆర్ఎస్ ముందే చెప్పిందని గుర్తు చేశారు. గతంలో సిండికేట్ కుమ్మక్కుతో ం10 శాతం అదనంగా ప్రజాధనం దోపిడీకి గురైందనీ, ఇప్పుడు -12 శాతానికి టెండర్ వచ్చిందని తెలిపారు. ఓబీ పనుల్లో జాప్యంతో బొగ్గు ఉత్పత్తి పడిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. బహిరంగ మార్కెట్‌లో కరెంటు కొనుగోలు చేస్తూ ప్రజల నెత్తిన చార్జీల భారం మోపుతున్నదని విమర్శించారు. సింగరేణి లాభాలకు గండి కొడుతూ కార్మికులు బోనస్‌కు కోత పెట్టే కుట్రను కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నని తెలిపారు. రాష్ట్ర ప్రజల ఆస్తి అయిన సింగరేణిని రాజకీయ కమీషన్లకు అడ్డాగా మార్చితే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. కొత్త నిబంధనలు తెచ్చాక సింగరేణిలో నమోదైన తొలి నెగెటివ్ బిడ్ ఇదేనని తెలిపారు. ముఖ్యమంత్రి బామ్మర్ది సృజన్‌రెడ్డి సిండికేట్‌ను బద్దలు కొడితే అసలైన పోటీ ఎలా ఉంటుందో, ధరలు ఎలా దిగి వస్తాయో ఈ ఒక్క టెండర్ నిరూపించిందని వివరించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకుల వాటాల కోసం, ముఖ్యమంత్రి బంధువుల కమీషన్ల కోసం కాకుండా ప్రజల ప్రయోజనాల కోసం, తెలంగాణ సంపదను కాపాడే విధంగా పనిచేయాలని డిమాండ్ చేశారు. సింగరేణి టెండర్లలో పూర్తి పారదర్శకత పాటించాలని కోరారు.

# మహిళల చేతుల్లోనే సమాజ భవిష్యత్తు

● మేడిపల్లి ఏసీపీ మోహన్



**తొలి అక్షరం/మేడిపల్లి/ మార్చి 8:** తన ఓర్పు సహనంతో కుటుంబాన్ని పోషించే మహిళల చేతుల్లోనే సమాజ భవిష్యత్తు ఆధారపడి ఉందని మేడిపల్లి ఏసిపి మోహన్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మేడిపల్లి పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తిస్తున్న మహిళ కానిస్టేబుల్ లకు మరియు మహిళా సిబ్బందికి సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏసీబీ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, మహిళలు తలుచుకుంటే సాధించ లేనిది ఏదీ లేదని అన్నారు. అమ్మగా, గృహిణిగా, ఉద్యోగినిగా అన్ని రంగాలలో వారి పాత్ర అద్భుతంగా పోషిస్తున్నారని కొనియాడారు. ఇట్టి కార్యక్రమంలో సీఐ గోవిందరెడ్డి,పిఎస్ ఎస్ఐలు మరియు సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన టీపీసీసీ సభ్యులు రంజిత్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 8:** వరంగల్ జిల్లా నెక్కొండ గ్రామ వాస్తవ్యులు భాషబోయిన రవి -యాకలక్ష్మి ల ప్రధమ కుమారుడు రాహుల్-మహేశ్వరీల వివాహ వేడుకకి హాజరై నూతన వదువరులను ఆశీర్వదించిన టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాస్ మాజీ పిఎసిఎస్ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, బుజంగరావు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు వీడుకోలు సభ




**తొలి అక్షరం/మేడిపల్లి/మార్చి 8:** వివేకానంద విద్యాపీఠ్ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈ సభ ఎంతో ఉత్సాహంగా కొనసాగింది. రాబోయే ఎస్.ఎస్.సి బోర్డు పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఉపాధ్యాయులు ఆశీర్వదించారు. ప్రతి విద్యార్థి జీవితంలో 10వ తరగతి మొదటి మెట్టు అని, ఇక్కడినుండే విద్యార్థి దశలో కీలక ఘట్టం ప్రారంభమవుతుందని అన్నారు. విద్యార్థులు తమ పాఠశాల జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ భావోద్వేగంతో మాట్లాడారు. ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన నర్సంపేట నియోజకవర్గ శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 8:** వరంగల్ జిల్లా వర్ధన్నపేట మాజీ శాసన సభ్యులు కొండేటి శ్రీధర్ కుమార్తె వివాహశీ హన్మకొండలో ఎస్ వి ఎస్ గార్డెన్ లో జరుగగా నూతన వదువరులను ఆశీర్వదించిన నర్సంపేట శాసన సభ్యులు పెద్దలు దొంతి మాధవరెడ్డి గారు వారితో పాటు టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు నర్సంపేట కోర్టు ఏ జి పి బండి శివ కుమార్, మడిపల్లి సర్పంచ్ వినోద్ లోక్ నాయక్, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ వారి ఆధ్వర్యంలో జల జీవన మిషన్, జల మహోత్సవం కార్యక్రమం

● చంద్రుగొండ గ్రామ సర్పంచ్ బక్కి కవిత- అశోక్







**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 8:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం చంద్రుగొండ గ్రామంలో మిషన్ భగీరథ వారి ఆధ్వర్యంలో "జలజీవన మిషన్" జల మహోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చంద్రుగొండ గ్రామ సర్పంచ్ శ్రీమతి బక్కి కవిత అశోక్ గారు హాజరై మాట్లాడుతూ, తాగునీటి ప్రాముఖ్యత గురించి వివరిస్తూ మిషన్ భగీరథ ద్వారా స్వచ్ఛమైన త్రాగునీటిని గ్రామంలో ప్రతి ఇంటికి అందించడంతో పాటు గ్రామంలో నల్ల కనెక్షన్ లేని వారికి పైపులను వేసి నల్ల కనెక్షన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. అనంతరం మిషన్ భగీరథ జిల్లా ఉన్నతాధికారులను గ్రామ పాలకవర్గం వారిని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మిషన్ భగీరథ డి ఈ దేవేందర్ రెడ్డి,సయ్యద్ హాజర్, ఏఈ రాజేష్, ఎన్ వంశి, ఈఈ నిర్మల,గ్రామ ఉపసర్పంచ్ బుద్దె సంపత్, వార్డ్ సభ్యులు, బక్కి రాజశేఖర్, సుష్మిత శివ, కొమ్ముల చిన్నారి, అనూష నవీన్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోక అనిల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బక్కి కుమారస్వామి,దాసరి సంపత్,మంచాల శ్రీధర్, ఎర్ర విజేందర్, ఛిద్రబోయిన సారయ్య, ఛిద్రబోయిన రాజు,బత్తిని శ్రీధర్,మంచాల యోగేశ్వర్,సంగని ప్రకాష్,బాకీ మహేష్ బాకీ కరుణాకర్, దాసరి రమేష్ సురేందర్, బక్కి రాజేందర్ మిషన్ భగీరథ పంప్ ఆపరేటర్లు, మిగతా సిబ్బంది,గ్రామ పంచాయతీ కార్యదర్శి , మహిళా మండల సమైక్య ఏపీఎం, సీసీ, మహిళా సంఘాల వివో,ప్రతినిధులు, సీఏ లు ,తదితరులు పాల్గొనడం జరిగింది.

## చిన్నూరి కార్తీక్ వివాహ వేడుకై హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన నర్సంపేట టీపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 8:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రానికి చెందిన చిన్నూరి కార్తీక్ వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్,నెక్కొండ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సంపేట కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్,ఓబిసిఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు,మాజీ పిఏసిఎస్ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, కదురు సాంబయ్య,సింగం అరుణ్ సోనూ తదితరులు నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## వ్యాక్సిన్ వాడకం ద్వారా ప్రాణాంతకర వ్యాధులను నివారించవచ్చు





**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో మార్చ్ 8:** హెచ్పివి వ్యాక్సిన్ వాడకం ద్వారా ప్రాంతకర వ్యాధులను నివారించవచ్చునని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ శ్రీనివాస్ లు తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాధారణ



ఆసుపత్రిలో హ్యూమన్ పాపిలోమా వైరస్ (హ్యూం) వ్యాక్సిన్ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (ఐవీసూ) డా. రవి రాథోడ్, జీజీహెచ్ సూపరింటెండెంట్ డా. శ్రీనివాసరావు సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, హ్యూం వ్యాక్సిన్ తీసుకోవడం ద్వారా మహిళల్లో గర్భాశయ కేన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులను నివారించుకోవచ్చని తెలిపారు. ముఖ్యంగా యువతులు, బాలికలు ఈ వ్యాక్సిన్‌ను తీసుకోవడం ద్వారా భవిష్యత్తులో ఆరోగ్య సమస్యలను నివారించవచ్చని వివరించారు. ప్రజలు ఈ వ్యాక్సిన్‌పై ఉన్న అపోహలను తొలగించి ఆరోగ్య సిబ్బంది సూచనల మేరకు వ్యాక్సిన్ తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలో హ్యూం వ్యాక్సిన్‌పై ప్రజల్లో అవగాహన పెంపొందించి మహిళల ఆరోగ్యాన్ని పరిరక్షించడమే లక్ష్యమని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీవీవీపీ కోఆర్డినేటర్ డా. చింత రమేష్, ఆర్ఎంఓ డా. జగదీశ్వర్, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా. లక్ష్మీనారాయణ, పెడియాట్రిక్ డాక్టర్ మోహన్ యూపీహెచ్‌సీ వైద్య అధికారి డా. మౌనిక, ఎంపీహెచ్ఈఓ కేవిఎల్ఎన్ స్వామి, తోట శ్రీనివాస్ గోపు రవి, అరుణ్, ప్రసాద్, రాజు తదితరులు పాల్గొన్నారు.


# ప్రతి పేదవాడికి ఇండ్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యం: తోటకూర వజ్రేష్ యాదవ్





**తొలి అక్షరం/ మేడిపల్లి /మార్చి 08:** ఇండ్లు లేని ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లను అందించి వారి సొంతింటి కలను నిజం చేయడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. మల్కాజ్గిరి కార్పొరేషన్ ఉప్పల్ జోన్ ఘట్కేసర్ సర్కిల్ పరిధిలోని మరిపల్లి గూడా, ,ఎదులాబాద్ లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఆదివారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ..ఎన్నికల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో భాగంగా, స్థలం ఉండి ఇల్లు నిర్మించుకునే ఆర్థిక స్తోమత లేని పేదలకు రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందించే ఇందిరమ్మ ఇళ్ల పథకం పక్కాగా అమలు చేస్తున్నామని తెలిపారు ఇంటి స్థలం కూడా లేని పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అందించే కార్యక్రమం కూడా త్వరలోనే ప్రారంభిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్,ఘట్కేసర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముత్యాల యాదవ్,ఘట్కేసర్ మండల్ మాజీ అధ్యక్షులు కర్రే రాజేష్,అమర, విశ్వనాథ్, ఉదయ్ రెడ్డి, కందుల కుమార్,బొక్క ప్రభాకర్ రెడ్డి,మాధవ రెడ్డి, నర్సింహా, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎంపీపీ,మాజీ పిఆర్ ట్రిబ్యునల్ మెంబర్ గటిక అజయ్ కుమార్



**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 8:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం అప్పల్‌రావుపేట గ్రామానికి చెందిన వడ్డే వేణుగోపాల్ పుష్ప దంపతుల కుమార్తె డాక్టర్ స్పందన వివాహ వేడుక వరంగల్ నగరంలోని హంటర్ రోడ్‌లో గల ఆకుతోట ఫంక్షన్ హాల్‌లో ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు నెక్కొండ మాజీ ఎంపీపీ గటిక అజయ్ కుమార్ హాజరై వరుడు అఖిల్ కుమార్ స్పందన లను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తాటిపల్లి శివకుమార్,మాజీ సర్పంచ్ వడ్డే సురేష్,మాజీ రామాలయ చైర్మన్ గన్ను కృష్ణ, యువ నాయకులు గోపగాని శ్రీకాంత్,యాసం బాలకృష్ణ,మురారిశెట్టి కరుణాకర్, బొల్లెపెల్లి శ్రవణ్, తిప్పని సుభాష్,హరీష్ బీఆర్ఎస్ నాయకులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.నూతన దంపతులకు అందరూ కలిసి శుభాకాంక్షలు తెలుపుతూ వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో నిండాలని ఆశీర్వదించారు

## ఉద్యోగ విరమణ జిల్లా అధికారి డాక్టర్ కలకోట్ల విజయభాస్కర్ వారికి మొక్కను అందజేసిన వన ప్రేమికుడు సమ్మయ్య



**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 8:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రం నుండిపెద్దపల్లి జిల్లా పశు వైద్య మరియు పశు వర్ధక శాఖ కార్యాలయం అధికారి 36 సంవత్సరాలుగా మూగజీవాల సేవ చేసిన డాక్టర్ కలకోట్ల విజయభాస్కర్ గారీ ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవం కు ఫిబ్రవరి నెల 28 తారీకు ప్రముఖ వన ప్రేమికుడు, గోపాలమిత్ర నల్లగొండ సమ్మయ్య పాల్గొని, శ్రీ డాక్టర్ కలకోట్ల విజయభాస్కర్ శ్రీమతి కలకోట్ల సుచేత కృపలాని ఆదర్శ దంపతులు వారికి సమ్మయ్య మొక్కను అందించి తన గురువు కి పదవి విరమణ ఆత్మీయ శుభాకాంక్షలు తెలియజేశారు.

## మానవసేవే మాధవసేవ





**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో మార్చి 8:** మానవసేవే మాధవసేవ అని పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, శాసనసభ్యులు వైద్యులు భూక్యా మురళి నాయక్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని కొత్త బజార్ హెచ్డిఎఫ్సి బ్యాంక్ ఎదుట లిసునైన కంటి హాస్పిటల్ ను పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, శాస సభ్యులు వైద్యులు భూక్యా మురళి నాయక్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగా నిర్మించిన సునైన కంటి హాస్పిటల్ ప్రారంభించి నందుకు చాలా సంతోషకరమని అంతేకాకుండా మానుకోట పట్టణంలో అధునాతన పద్ధతిలో కంటి ఆపరేషన్ లు మరియు వైద్య పరీక్షలు నిర్వహించి వారికి కంటి సమస్యలను శాశ్వత పరిష్కార మార్గాలు చూపుతారని అంతే కాకుండా ఎంతో అనుభవజ్ఞులు అయిన డా"కవిత,సురేష్ ఈ హాస్పిటల్ ను ప్రారంభించినందుకు చాలా సంతోషంగా ఉంది అని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట పట్టణ నాయకులు,జిల్లా నాయకులు,మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన టీపీసీసీ సభ్యులు రంజిత్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 8:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం సాయిరెడ్డి పల్లి గ్రామ వాస్తవ్యులు శ్యామల వెంకట్రాంరెడ్డి -మాదవి ల కుమారుడు శివ సాయి రెడ్డి శ్వేత ల వివాహ వేడుకకి హాజరై నూతన వదువరులను ఆశీర్వదించిన టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, మండలవర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాస్, సాయిరెడ్డి పల్లి సర్పంచ్ బండారు పెల్లి వినాయకుమారి శ్రీనివాస్ రావు, మాజీ పిఎసిఎస్ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి,మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మండల అధ్యక్షులు బక్కి అశోక్‌ని పరామర్శించిన రెడ్లవాడ కాంగ్రెస్ నాయకులు




**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 8:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో ఇటీవల ప్రమాదవాషత్తు నెక్కొండ మండల అధ్యక్షులు బక్కి అశోక్ కాలుకి గాయం కాగా వారి నివాసానికి వెళ్లి పరామర్శించిన రెడ్లవాడ గ్రామ పార్టీ అధ్యక్షులు రావుల రాజు,దుడిమెట్ల రాజమౌళి, మత్తడి తండా బానోత్ వీరన్న (చిన్న) త్వరగా కోలుకోవాలని ఆ దేవుని ప్రార్థిస్తున్నట్టు భానోత్ వీరన్న తెలిపారు. పల్ల కొండ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ రైతుల కోసం వినూత్న ఆలోచన



**తొలి అక్షరం/రామన్నపేట మార్చి 8:** వ్యవసాయం ఆధారిత గ్రామమైన మన ఇంద్రపాలనగరం లో కోతుల సమస్య నుండి రైతులకు,గ్రామస్తులకు విముక్తి కల్పించడం కోసం కోతులసమస్య నుండి శాశ్వత పరిష్కారం కోసం శతవిధాలా ప్రయత్నిస్తున్న గర్ధాస్ విక్రమ్ సర్పంచ్ .ధాతల సహాయం తో బోన్లు చేయిస్తున్నారు అలాగే ప్రచార మధ్యమాలో జరుగుతున్న ప్రచారం చూసి గుడ్డెలుగు మాస్క్ లు తెప్పించి గ్రామం లో కోతులు అధికంగా ఉండే ప్రదేశాలలో తిరుగుతున్నారు.కోతుల సమస్య పరిష్కారం కోసం సర్పంచ్ , గ్రామ పెద్దలు పడుతున్న తపన చూసి రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## మహిళా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న దైద రవీందర్



**తొలి అక్షరం/రామన్నపేట మార్చి 8:** నియోజకవర్గ కేంద్రం ఆఫీసర్స్ కాలనీ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళా సోదరీమణులతో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేసి మహిళలు నిర్వహించుకున్న పోటీలకు బహుమతులు అందజేసిన దైద రవీందర్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గార్లపాటి రవీందర్ రెడ్డి నకిరేకల్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మరియు మహిళా సోదరీమణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



# ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వ యంత్రాంగం వైఫల్యం

- రామన్నపేట పట్టణ అభివృద్ధికి ప్రతేక నిధులు కేటాయించాలీ
- సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్
- రామన్నపేటలో ఇంటింటికి సిపిఎం కార్యక్రమం



**తొలి అక్షరం/రామన్నపేట మార్చి 8:** ప్రజలకు కనీస మౌళిక సౌకర్యాలు కల్పించి ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వ యంత్రాంగం విఫలం చెందుతున్నాయని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ ప్రభుత్వాన్ని విమర్శించారు. రామన్నపేట పట్టణ కేంద్రంలో ఇంటింటికి సిపిఎం కార్యక్రమం స్థానిక నాయకులతో కలసి నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలను నేరుగా కలిసి సమస్యలు తెలుసుకొని సిపిఎం ప్రజా ఉద్యమాలకు ప్రజావిరాళం చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒకనాటి పాత తాలూకా, నియోజకవర్గ కేంద్రమైన రామన్నపేట నేడు సమస్యల వలయంలో ఉన్నాడని. పట్టణ అభివృద్ధికి 20 కోట్ల రూపాయలు కేటాయించి అభివృద్ధి చేయాలని అన్నారు. పారిశుధ్య లోపం, తాగునీటి సమస్యపై ప్రత్యేక చొరవ చూపి ప్రజా పార్కులను ఏర్పాటు చేయాలన్నారు. అధిక వర్షాలు సంబవించినప్పుడు వరదల కారణంగా ఇండ్లలోకి నీరు వస్తుందని. డ్రైనేజి పక్కడ్బెందీగా ఏర్పాటు చేయాలన్నారు. పూర్తి స్థాయిలో అంతర్గత రోడ్ల నిర్మాణం చేసి కోతులు, కుక్కలు, పందుల బెడద నుండి ప్రజలను కాపాడాలని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌళిక సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్నారు.సిపిఎం ప్రజా పోరాటలకు ప్రజా విరాళం అందించి సమస్యల పరిష్కారంకై జరిగే ఉద్యమాలకు ప్రజలు బాసటగా నిలవాళన్నారు.**కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలపై ప్రజలతో నిరసన** కేంద్రంలో ఉన్న బీజేపీ ధరలను పెంచి సామాన్యులపై పెనుభారాలు మోపుతుందని స్థానిక ప్రజలతో కలిసి గ్యాస్ సిలిండర్లతో నిరసన తెలపటం జరిగింది. యుద్ధాల కారణం చూపి పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను పెంచి బీజేపీ ప్రభుత్వం పెదాలపై పెనుభారాలు మోపుతుందని, దేశంలో సామాన్య పేదల బ్రతికే పరిస్థితి లేదని అన్నారు. పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని లేని పక్షంలో ప్రజలు తిరగబడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యుడు కందుల హనుమతు, మండల కమిటి సభ్యులు గొరిగే సోములు, బావండ్లపల్లి బాలరాజు, గాదె నరేందర్,పట్టణ కార్యదర్శి మునికుంట్ల లెనిన్,నాయకులు పల్లె సత్యం, బావండ్లపల్లి సత్యం, బాబూచారి, వేముల మల్లేశం, బండ శ్రీశైలం, మునికుంట్ల రాణి, కుందూరు వెంకటేశం, రాసాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొమ్మర ఘటనపై నిరసనగా కోవత్తులతో నివాళి అర్పించిన రజక సంఘము




**తొలి అక్షరం/రామన్నపేట మార్చి 8:** నాగర్కర్నూల్ జిల్లా కొమ్మర గ్రామం లో మల్లన్న జాతర సందర్భంగా జరిగిన దారుణ ఘటనలో దేవుడి దర్శనం అడిగిన కుటుంబం పైన దాడి జరగగా రెండు నెలల పసిబిడ్డ మృతి చెందింది ఫిబ్రవరి 18,2026 జరిగిన ఈ ఘటనలో కుల వివక్ష హత్య రాజకీయాల కోణం ఉందని భాదిత కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలని ఇంద్రపాలనగరం రజక సంఘము ఆధ్వర్యంలో స్థానిక అంబెడ్కర్ సెంటర్ వద్ద కోవత్తులతో బాధిత కుటంబానికి సంఘీభావం తెలియచేశారు. గ్రామ సర్పంచ్ గర్దాస్ విక్రమ్ , రజక సంఘము అధ్యక్షులు బోనగిరిశ్రీనివాస్ ,యువ నాయకులు సింగరబోయిన గణేష్,కాటేపల్లి యాదయ్య, నక్క వెంకటేశం, కొమ్మగోని రమేష్,రజక యువజన సంఘం అధ్యక్షులు వెలిమినేటి సురేష్,రజక సంఘం సభ్యులు వడ్లకొండ వెంకటేశం,భువనగిరి వెంకటేశం,భువనగిరి సంజీవ, కొనరాతి నరేష్,పాలమాకుల నరేష్, భువనగిరి శ్రీనివాస్,బోనగిరి శ్రీను,చంద్రశేఖర్, వెలిమినేటి నరేష్, భువనగిరి మధు, వడ్లకొండ సందీప్, వడ్లకొండ పండిత్, బోనగిరి మధు, భువనగిరి విష్ణు, బోనగిరి చందు, వడ్లకొండ చందు,తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను గౌరవించడం మన సాంప్రదాయం

- కంభంపాటి శ్రీనివాసులు గౌడ్ సర్పంచ్ పల్లివాడ



**తొలి అక్షరం/రామన్నపేట మార్చ్ 8:** రామన్నపేట మండలం పల్లివాడ గ్రామంలో సర్పంచ్ కంభంపాటి శ్రీనివాసులు గౌడ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా జరిగినది నూతనంగా ఎన్నికైన మహిళా వార్డు మెంబర్లను మహిళా సంఘం అధ్యక్షురాలు ను గ్రామపంచాయతీ మహిళా సిబ్బందిని ఘనంగా సన్మానించడం జరిగినది అనంతరం గ్రామ సర్పంచ్ కంభంపాటి శ్రీనివాసులు గౌడ్ పత్రికా సమావేశంలో మాట్లాడుతూస్త్రీ లేకపోతే జననం లేదు, స్త్రీ లేకపోతే గమనం లేదు, స్త్రీ లేకపోతే సృష్టిలో జీవం లేదు." సృష్టిలో మహిళ లేని సమాజాన్ని మనం ఊహించలేము. తల్లిగా, సోదరిగా, భార్యగా, కుమార్తెగా కుటుంబానికి వెన్నుముకగా నిలవడమే కాకుండా, విద్య, వైద్యం, వ్యాపారం, అంతరిక్షం,సేవ, సైన్యం ,రాజకీయం..... ఇలా అన్ని రంగాలలో మహిళలు తమ ప్రతిభను నిరూపించు కుంటున్నారు.ఇది కేవలం ఒక రోజు గుర్తుంచు కోవడం కాదు. సమాజంలో మహిళల శ్రమ, త్యాగం మరియు వారి గొప్పతనాన్ని గుర్తించే ఒక గొప్ప సందర్భంగా భావించాలి. అని తెలుపుతూ రామన్నపేట మండలం ప్రజల అందరికీ అంతర్జాతీయ మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపినారుఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ పావురాల మచ్చగిరి వార్డు మెంబర్లు కంబాలపల్లి మధు దండిగా నరసింహ గ్రామపంచాయతీ సిబ్బంది మచ్చగిరి బట్టు మీనయ్య గ్రామ యువకులు దండిగా సందీప్ దండిగా నాగరాజు దేశపాక రాజు తదితరులు పాల్గొన్నారు

## ఎన్ఐటీ వరంగల్‌లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

- ముఖ్య అతిథిగా హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్




**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఐటీ) వరంగల్ మహిళా సెల్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు బోస్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. అకాడెమియా,సమాజంలో మహిళల సాధనలను,సేవలను గౌరవిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం మహిళా సెల్ చైర్‌పర్సన్ ప్రొఫెసర్ ప్రియాంక చావ్లా స్వాగత ప్రసంగంతో ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆమె మహిళల సాధికారతకు అనుకూలమైన,సహకార వాతావరణాన్ని విద్యా,వృత్తి రంగాల్లో అభివృద్ధి చేయాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ అలాగే ఎన్ఐటీ వరంగల్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుద్ధి హాజరయ్యారు. ముఖ్య అతిథి చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ...మహిళా సాధికారత,నాయకత్వం,సమాన అవకాశాల ప్రాముఖ్యతను వివరించారు. సమానత్వం,అభివృద్ధికి దారితీసే సమాజ నిర్మాణానికి సమిష్టి దృష్టి అవసరమని ఆమె పేర్కొన్నారు. ఎన్ఐటీ వరంగల్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుద్ధి మాట్లాడుతూ...విద్య,పరిశోధన,ఆవిష్కరణలలో మహిళల కీలక పాత్రను ప్రస్తావించారు. మహిళలకు సహచరులు,విద్యార్థులు అత్యున్నత గౌరవం ఇవ్వాల్సిన అవసరం ఉందని,సమానత్వం,అభివృద్ధి లక్ష్యాలతో కూడిన సమగ్ర విద్యా వాతావరణాన్ని పెంపొందించాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. కార్యక్రమం సందర్భంగా డైరెక్టర్ ముఖ్య అతిథిని సన్మానించారు. అలాగే సంస్థలో 25 సంవత్సరాల సేవ పూర్తి చేసిన మహిళా అధ్యాపకులను వారి విశిష్ట సేవలకు గుర్తింపుగా సన్మానించారు. ఈ వేడుకలో విద్యార్థులు నిర్వహించిన మహిళా దినోత్సవ కార్యకలాపాలు కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అదనంగా మహిళా అధ్యాపకులందరికీ వారి సేవలకు కృతజ్ఞతగా గుర్తింపుగా స్మారక చిహ్నాలు అందజేశారు. చివరగా ఐసీసీ చైర్‌పర్సన్ ప్రొఫెసర్ పాత్రి వెంకట శ్రీలక్ష్మి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం జాతీయ గీతంతో కార్యక్రమం ముగిసింది. తరువాత అతిథులకు హై టీ ఏర్పాటు చేశారు.

# మహిళా సాధికారతతోనే నవ సమాజ నిర్మాణం

### హెరిటేజ్ ఫుడ్స్ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ నారా భువనేశ్వరి


### హెరిటేజ్ విజయ ప్రస్థానంలో మహిళలది అగ్రతాంబూలం

### నాగులపల్లిలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

### భారీగా తరలివచ్చిన పాడి రైతులు

### విజయవంతం అయిన పశువైద్య శిబిరం

**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చి08:** మహిళలు కేవలం ఇంటికే పరిమితం కాకుండా స్వశక్తితో ఆర్థికంగా ఎదిగి, సమాజంలో ఎందరికో ఆదర్శంగా నిలవాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి, హెరిటేజ్ ఫుడ్స్ వైస్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ నారా భువనేశ్వరి పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రంగారెడ్డి జిల్లా ఫరూఖ్ నగర్ మండలం నాగులపల్లి గ్రామ సమీపంలోని ఫంక్షన్ హల్ లో హెరిటేజ్ సంస్థ ఆధ్వర్యంలో పశువైద్య శిబిరం, పాడి మహిళా రైతులతో ప్రత్యేక ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకలకు ఆమె ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నారా భువనేశ్వరి మాట్లాడుతూ.. గత 34 ఏళ్లుగా పాల ఉత్పత్తి రంగంలో హెరిటేజ్ సంస్థ అప్రతిహతంగా కొనసాగుతోందని, ఈ ప్రయాణంలో 50 శాతం వాటా మహిళలదే





అని స్పష్టం చేశారు. మహిళల నాయకత్వం, ధైర్యం, మేనేజ్‌మెంట్ సామర్థ్యం అభినందనీయమని కొనియాడారు. ప్రస్తుతం సంస్థకు మహిళా రైతులు ప్రతిరోజూ సుమారు 3 లక్షల లీటర్ల పాలను అందజేస్తూ ఆర్థికంగా బలోపేతం అవుతున్నారని ఆమె హర్షం వ్యక్తం చేశారు. పశువైద్య శిబిరం ద్వారా పాడి పశువుల ఆరోగ్యం, నాణ్యమైన పాల ఉత్పత్తిపై నిపుణులు రైతులకు అవగాహన కల్పించారని, మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, ముఖ్యంగా పాడి పరిశ్రమలో ఆధునిక మెలకువలు నేర్చుకుంటూ ముందుకు సాగాలని భువనేశ్వరి ఆకాంక్షించారు. ఒక మహిళ ఆర్థికంగా స్థిరపడితే ఆ కుటుంబంతో పాటు గ్రామం, రాష్ట్రం, చివరకు దేశమే బాగుపడుతుందని ఆమె ఉద్ఘాటించారు. **మహిళా భద్రతపై గళం.. ప్రభుత్వాల బాధ్యత** మహిళల భద్రత అంశంపై భువనేశ్వరి కీలక వ్యాఖ్యలు చేశారు. మహిళల రక్షణ అనేది కేవలం మాటలకే పరిమితం కాకూడదని, అది ప్రభుత్వాల ప్రాథమిక బాధ్యత అని పేర్కొన్నారు. మహిళలపై అగైత్యాలకు పాల్పడే వారిపై అత్యంత కఠినంగా వ్యవహరించాలని, తద్వారా నేరస్థుల్లో భయం కలగాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పకడ్బందీ రక్షణ చట్టాలను అమలు చేయాలని, మహిళలు నిర్భయంగా తిరిగే



వాతావరణం కల్పించాలని డిమాండ్ చేశారు. అంతకముందు కార్యక్రమంలో భాగంగా చిన్నారులు పాడిన గీతాలు అలరించాయి. అనంతరం తెలంగాణ జాతీయ గీతాన్ని ఆలపించి అందరిలో స్ఫూర్తిని నింపారు. ఈ కార్యక్రమాలకు ఉమ్మడి పాలమూరు, రంగారెడ్డి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో మహిళా పాడి రైతులు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ సంబశివరావు, పాల సేకరణ శాఖాధిపతి రామ్మోహన్ రావు, రైతు సంక్షేమ కార్యనిర్వాహణధికారి డాక్టర్ బానోతు శ్రీను, హైదరాబాద్ రిజియన్ పాలసేకరణ అధికారి కే.బీ. నర్సింగ్ రావు, నందిగామ బ్రాంచ్ అధికారులు నరేష్, స్వామి గౌడ్, వెటర్నరీ డాక్టర్ వేణు పాల్గొన్నారు.



## ఆర్థిక సహాయం అందజేత



**తొలి అక్షరం/రామన్నపేట మార్చి 8:** యధాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ ఆదిజాంభవ మఠంలో జాంభవంతుని విగ్రహ ప్రతిష్ట కార్యాక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి ఇంద్రపాలనగర గ్రామ మాదిగ కమ్యూనిటీ వారి సహకారంతో ఇప్పుడే కాకుండా భవిష్యత్తులో కూడా మా సహకారం ఉంటుందని 12,000 రూపాయలు విగ్రహ ఆవిష్కరణకు చంధా రూపంలో గ్రామం తరపున రుద్రాల గోపాల్ గురు స్వామి, మంటి శంకర్,రుద్రాల అశోక్, మంటి మల్లేష్, గొళ్ళెపల్లి గణేష్, రుద్రాల విక్కీ అందజేయడం జరిగింది వారికి ఆలయం తరపున సన్మానం చేయడం జరిగింది.

## డిజిటల్ ఎఫ్ఐఆర్ నమోదు విధానంపై పోలీసులకు శిక్షణ

**- షాద్ నగర్‌లో కేసుల దర్యాప్తుపై అవగాహన కార్యక్రమం**



**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చి08:** ఫ్యూచర్ సీటీ కమిషనరేట్ పరిధిలోని షాద్‌నగర్ డీసీపీ కార్యాలయంలో పోలీసు అధికారులకు కేసుల దర్యాప్తుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (డీసీపీ) శిరీష రాఘవేందర్ మరియు స్థానిక ఏసీపీ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ శిక్షణలో కీలక అంశాలపై చర్చించారు. గొడవలు లేదా దాడులు జరిగినప్పుడు కేసులను ఎలా నమోదు చేయాలి, సాక్ష్యాలను ఎలా సేకరించాలి అనే అంశాలపై నందిగామ ఎస్ఐ యాదయ్య, ఏఎస్ఐ శ్రీనివాస్ వివరించారు. ఐటీ విభాగానికి చెందిన పీసీ బాలరాజు ఒక వినూత్న విధానాన్ని పరిచయం చేశారు. ఇకపై ఘటన జరిగిన చోటు నుండే (ఆన్ ది స్పాట్) డిజిటల్ పద్ధతిలో ఎఫ్ఐఆర్ నమోదు చేసే విధానంపై అధికారులకు అవగాహన కల్పించారు.డిజిటల్ సాక్ష్యాల సేకరణ వల్ల కేసుల విచారణ వేగవంతం అవుతుందని, బాధితులకు త్వరగా న్యాయం జరుగుతుందని అధికారులు తెలిపారు. షాద్‌నగర్ జోన్ పరిధిలోని ఎస్‌హెచ్‌ఓలు, ఎస్ఐలు మరియు స్టేషన్ రైటర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బర్కత్‌పురలో ఇఫ్తార్ విందు

**తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి 08:** పవిత్ర రంజాన్ మాసంలో ముస్లింలు ఒక్కపొద్దులు ఉంటూ పవిత్రంగా అల్లాను ఆరాదిస్తారని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. అన్వర్



ఉలూం ఇనిస్టిట్యూట్స్ సెక్రటరీ నవాబ్ మహ బూబ్ అలంఖాన్, టీపీసీసీ ఉపాధ్యక్షుడు నవాబ్ ముజాహిద్ అలంఖాన్ ఆధ్వర్యంలో ఆదవారం రాత్రి బర్కత్ పుర లో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. టీపీసీసీ అధ్యక్షుడు బి.మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రులు వివేక్ వెంకటస్వామి, అజారుద్దీన్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ ఆలీ, ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు మోత రోహిత్ తదితరులు ఈ సందర్భంగా మత పెద్దలతో కలిసి ప్రార్ధనలు చేసి ఇఫ్తారన్ను స్వీకరించారు. అనంతరం మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ ముజా యిద్ అలంఖాన్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ఎనలేని కృషి చేశార ని కొనియాడారు. రంజాన్ మాసం అనేది పేద, ధనిక భావం లేకుండా అందరిని సమానంగా చూస్తుందని, ఇఫ్తార్ విందు ఇందుకు నిదర్శనమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలను సమానంగా చూస్తుందని మంత్రి వివేక్ స్పష్టం చేశారు.

# రోజా క్రియేషన్స్ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవం వేడుకలు

**• ముఖ్య అతిథిగా తెలంగాణ అర్చక ఉద్యోగ జేఏసీ చైర్మన్ గంగు ఉపేందర్ శర్మ**



**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** హనుమకొండ అయ్యప్ప దేవాలయం దారిలో వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణమండపంలో రోజా క్రియేషన్స్ ఆలేటి శ్యామ్ సుందర్ అధ్యక్షతన మహిళా దినోత్సవం వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ అర్చక ఉద్యోగ జేఏసీ చైర్మన్ గంగు ఉపేందర్ శర్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ విజయానికి తొలిమెట్టు ఆత్మవిశ్వాసం.ఇది లేకపోతే ఉన్న ప్రతిభ కూడా వెలుగులోకి రాదు.అందుకే ఆమె తన సామర్థ్యాన్ని తాను నమ్మిన క్షణమే గెలుపు తలుపు తెరుచుకుంటుంది అని తెలుసుకోవాలి. వీర వనితల గాథలు చదవడం విధిని ఎదిరించి గెలిచిన వారి కథలు తెలుసుకోవడం మనకు మనపై నమ్మకాన్ని కలిగిస్తాయి.అప్పుడే ఎటువంటి పరిస్థితినైనా ధైర్యంగా ఎదుర్కొనే శక్తి వస్తుంది.విద్య ఏ వ్యక్తికైనా శక్తివంతమైన ఆయుధం అది మనలో జ్ఞాన జ్యోతిని వెలిగిస్తుంది.మన జీవితంలో ఏ సందర్భంలో ఏ నిర్ణయం తీసుకోవడానికి అయినా ఆ విషయం పట్ల అవగాహన ఉండడం చాలా ప్రధానం.అలాంటప్పుడు మనకు సరైన దిశలో మార్గాన్ని నిర్దేశనం చేసేందుకు విద్య ఎంతగానో తోడ్పడుతుంది.ఆర్థికంగా సామాజికంగా చదువు మనిషిని బలపరుస్తుంది.ఆర్థిక స్వావలంబన దిశలో స్వేచ్ఛకు పునాది ఇది నచ్చినట్టు అన్ని మాత్రమే కాదు కనీసం బతకాలన్న డబ్బు ఎంతో అవసరం.అది వచ్చే మార్గాన్ని ఏ వ్యక్తి అయినా తప్పక గౌరవించాల్సిందే. బాధ్యతలను పంచుకుంటూ తన కాళ్ళ మీద తను నిలబడే ప్రతి స్త్రీకి గౌరవం తప్పక లభిస్తుంది.ఆర్థిక స్వావలంబన సాధించినప్పుడు మహిళా కూడా కుటుంబానికి సమాజానికి బలమే తప్ప బలహీనత కాబోదు.అందుకే వృత్తి ఉద్యోగం వ్యాపారం ఏం చేసినా బతుకు తెరువు మీద ఆడపిల్ల కూడా తప్పక దృష్టి పెట్టాలి.సంపాదనను పొదుపు మదుపు చేసే మార్గాలు తెలుసుకోవాలి.ఆర్థిక స్వలంబన మహిళలకు బలమైన నిర్ణయాలు తీసుకునే ధైర్యాన్నిస్తుంది. అవమానాన్ని సవాళ్లను ఎదుర్కొనడానికి సహనాన్ని మించిన అస్త్రం మరొకటి ఉండదు.తరాల నుంచి వస్తున్న వివేక్షణను ఎదుర్కోవడానికి ప్రపంచవ్యాప్తంగా మహిళ లోకం చేసిన ఎన్నో పోరాటాల ప్రధాన బలం కూడా ఇదే.ఆ ఫలాలు రోజు రోజుకి మరింత రుచిగా మారేవే మహిళలకు తక్కువ ప్రాధాన్యం ఉన్న ఉన్నత పదవులు రాజకీయాలాంటి రంగంలోనూ రాణించేందుకు సహన శక్తి సహకరిస్తుంది.అప్పుడు స్త్రీలకు సమాన హక్కులు ఇచ్చే మరిన్ని చట్టాలను ఇంకా పటిష్టంగా చేసుకునే అవకాశం మహిళా లోకానికి దక్కుతుంది అని అన్నారు. సుమారు 200 మంది మహిళలు పాల్గొని ఆటపాటలతో అలరింపజేశారు.

# నిధుల కేటాయింపుపై ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు

**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** యూ జి డి నిధుల కేటాయింపుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి ఎంపీ,ఎమ్మెల్యేలు కృతజ్ఞతలు తెలిపారు.త్రినగరాలు అయిన వరంగల్,హనుమకొండ,కాజీపేట నగరాల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ (ఖ+ఱ) నిర్మాణానికి భారీ స్థాయిలో నిధులు కేటాయించిన నేపథ్యంలో ఆ ప్రాంత ప్రజాప్రతినిధులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు.ఎన్నికల సమయంలో త్రినగరాల అభివృద్ధి కోసం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీ మేరకు రూ.5257.20 కోట్ల భారీ నిధులను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ వరంగల్ ఎంపీ కడియం కావ్య,వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి,పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి,వర్ధన్నపేట నియోజకవర్గం శాసనసభ్యులు కేఆర్ నాగరాజు,శాసన మండలి సభ్యులు బస్వరాజు సారయ్య ముఖ్యమంత్రిని కలిశారు.ఈ



సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ...నాడు ఎన్నికల్లో వరంగల్ ప్రజల చిరకాల వాంఛ నెరవేర్చాలని ముఖ్యమంత్రి ని కోరడం నేడు నిధులు మంజూరు చేసి పనులకు పరిపాలన పరమైన అనుమతులు ఇవ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు.నాపై అమితమైన నమ్మకంతో ఓటు వేసి గెలిపించిన ప్రజలకు నిలబెట్టుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు.వరంగల్ నగర అభివృద్ధికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ప్రాజెక్ట్ కీలకమైందని తెలిపారు. చాలా సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఈ సమస్యను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భారీ స్థాయిలో నిధులు కేటాయించడం సంతోషకరమని పేర్కొన్నారు.జనాభా పెరుగుతున్న నేపథ్యంలో ఆధునిక మౌలిక వసతులు అత్యవసరమని అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ అమలులోకి వస్తే నగరాల్లో పారిశుధ్య పరిస్థితులు మెరుగుపడటంతో పాటు ప్రజలకు ఆరోగ్య పరిరక్షణలో కూడా ఎంతో మేలు జరుగుతుందని ఆయన అన్నారు.ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వరంగల్ అభివృద్ధికి కొత్త దిశను చూపుతుందని భవిష్యత్తులో నగరాన్ని ఆధునిక మౌలిక వసతులతో అభివృద్ధి చేసే దిశగా ఇది కీలకమైన అడుగుగా నిలుస్తుందని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అభిప్రాయపడ్డారు. వరంగల్ ప్రజల తరఫున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రజాప్రతినిధులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# మహిళా దినోత్సవం సేవా కార్యక్రమంగా మలిచిన సదర్ శీను

**మహిళలను గౌరవించడం సమాజ బాధ్యత**

**. బీసీ సేన జిల్లా అధ్యక్షుడు సదర్ శీను**

**మహిళలు ఆర్థిక విద్య వైద్య ఆయా రంగాలలో ఎదిగేందుకు కృషి చేస్తాం**

**రంగారెడ్డి జిల్లా బీసీ సేన అధ్యక్షుడు సదర్ శీను ఆధ్వర్యంలో ఓల్డ్ ఏజ్ హోమ్‌లో మహిళా దినోత్సవ వేడుకలు**





**తొలి అక్షరం/షాద్ నగర్,మార్చి08:** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని షాద్‌నగర్ పట్టణ కేంద్రంలోని ఓల్డ్ ఏజ్ హోమ్ నవోదయ సేవా సంఘంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. బీసీ సేన ఆధ్వర్యంలో మహిళా మణులందరికీ ఘనంగా సత్కరించి, చీరలు , పండ్లు బెడ్లు తదితర ఆహార పదార్థాలను అందించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని రంగారెడ్డి జిల్లా బీసీ సేన అధ్యక్షుడు సదర్ శీను సేవా కార్యక్రమంగా మలిచారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మహిళలు కుటుంబానికి, సమాజానికి అండగా నిలుస్తూ కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. తల్లి, అక్క, చెల్లెలుగా మహిళలు సమాజ నిర్మాణంలో ఎంతో గొప్ప బాధ్యతను నిర్వర్తిస్తున్నారని అన్నారు. మహిళలకు గౌరవం ఇవ్వడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని వృద్ధాశ్రమంలోని మహిళలతో కలిసి జరుపుకోవడం తనకు ఎంతో ఆనందంగా ఉందని సదర్ శీను చెప్పారు.వృద్ధాశ్రమంలో నివసిస్తున్న మహిళలకు పండ్లు, బిస్కెట్లు, అవసరమైన వస్తువులను అందజేశారు.వారితో కొంతసేపు మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని ధైర్యం చెప్పారు. ప్రతి ఒక్కరూ మహిళలను నేటి సమాజంలో గౌరవించాల్సిన అవసరం ఎంతో ఉందని పేర్కొన్నారు. కుటుంబ వ్యవస్థకు మహిళలే ఆధారం అని, వారి త్యాగం, ప్రేమ వల్లే సమాజం ముందుకు సాగుతుందని అన్నారు. కానీ ఆధునిక కాలంలో కుటుంబ విలువలు కొంత మేర తగ్గిపోతున్నాయని, దాని ప్రభావంగా చాలా మంది వృద్ధ మహిళలను వృద్ధాశ్రమాలకు చేర్పిస్తున్న పరిస్థితులు కనిపిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.తల్లిదండ్రులు మనలను పెంచి పెద్దలను చేసిన తర్వాత వారిని వృద్ధాశ్రమాలకు పంపించడం బాధాకరమైన విషయం అని అన్నారు.వృద్ధులను గౌరవిస్తూ..వారి సంరక్షణ బాధ్యతను ప్రతి కుటుంబం తీసుకోవాలని సూచించారు. మహిళలను గౌరవించడం, వారి సేవలను గుర్తించడం ద్వారానే సమాజం మరింత సుస్థిరంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు.మహిళా దినోత్సవం వంటి ప్రత్యేక రోజుల్లో మాత్రమే కాకుండా ప్రతి రోజూ మహిళలకు గౌరవం ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు.కుటుంబాల్లో ప్రేమాభిమానాలు పెంపొందించి వృద్ధులను ఆదరించడంలో ప్రతి ఒక్కరూ ముందుండాలని సూచించారు.మహిళల సేవలను గుర్తిస్తూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా సమాజం లో సేవాభావం పెంపొందుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు.షాద్ నగర్ నియోజకవర్గం బీసీ సేన ఇంచార్జ్ ప్యాట జయ శ్రీకాంత్ మాట్లాడుతూ.... మహిళలను ఆయా రంగాలలో ఎదిగేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు.బీసీ సేన రాష్ట్ర అధ్యక్షులు వరప్రసాద్ యాదవ్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సదర్ శ్రీనివాస్, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి జయ శ్రీకాంత్, కోర్ కమిటీ సభ్యుడు చిన్న బాలరాజ్, హాజీపల్లి మాజీ సర్పంచ్ సింగారం శ్రీనివాస్, కమిటీ సభ్యులు శ్రీకాంత్, షాద్‌నగర్ టౌన్ అధ్యక్షురాలు కే. సరస్వతి, ఉపాధ్యక్షురాలు కే. పద్మ, 16వ వార్డు అధ్యక్షురాలు యాదమ్మతో పాటు ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళల ఆత్మగౌరవం ఇంటి నుంచే ప్రారంభం కావాలి

**కుటుంబ సభ్యులను సన్మానించిన ప్యాట జయ శ్రీకాంత్**

**నా తల్లి నాకు మార్గదర్శకం**

**బీసీ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి ప్యాట జయ శ్రీకాంత్**

**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చి08:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలందరికీ బీసీ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి, షాద్‌నగర్ నియోజకవర్గం ఇంచార్జ్ ప్యాట జయ శ్రీకాంత్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. మహిళలను గౌరవించడం ప్రతి ఒక్కరి ఇంటి నుంచే ప్రారంభం కావాలన్నారు.కుటుంబంలో మహిళలకు ఇచ్చే గౌరవమే సమాజంలో వారి స్థానం, విలువలను నిర్ణయిస్తుందని పేర్కొన్నారు.సమాజంలో మహిళలు ఈరోజు ఆత్మవిశ్వాసంతో గౌరవ స్థానాల్లో నిలుస్తున్నారంటే అందుకు తల్లులే ప్రధాన మార్గదర్శకులని జయ శ్రీకాంత్ తెలిపారు. ప్రతి ఆడపిల్ల తన తల్లి, అక్కాచెల్లెళ్లు, స్నేహితురాళ్లతో కలసి పెరిగే సంస్కారాల ద్వారా మంచి అలవాట్లు, సమాజ సేవ పట్ల ఆసక్తి, నలుగురితో ఎలా మెలగాలో నేర్చుకునే అవకాశం పొందుతుందని వివరించారు.ప్రతి కుటుంబం సమాజానికి ఆదర్శంగా నిలవాలంటే మహిళల పాత్ర ఎంతో ముఖ్యమని ఆమె అన్నారు. ఇంటి నుంచే సేవా కార్యక్రమాలకు ముందుండే భావనను పెంపొందించుకోవాలని సూచించారు. మహిళలు తమ కుటుంబాన్ని సక్రమ మార్గంలో



నడిపిస్తూ దేశ ప్రగతికి మార్గదర్శకులుగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు.ఈ సందర్భంగా తన తల్లి, చిన్నమ్మ, పెద్దమ్మ, అక్కాచెల్లెళ్లు, కూతుళ్లు, స్నేహితురాళ్లతో కలిసి మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. తన తరపున, జాతీయ బీసీ సేన తరపున ప్రతి ఒక్కరికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఒక్కరితో మొదలై నేడు నియోజకవర్గం వ్యాప్తంగా బీసీ సేన ఉద్యమంలా మారిందని , అలాంటి ఘనత ప్యాట జయ శ్రీకాంత్ పని తనం ఆమె తీరు స్ఫూర్తిదాయకమని తోటి మహిళా మణులు అభినందించారు.భవిష్యత్తులో మరింత విస్తరించేలా , ఆర్థికంగా విద్యా, వైద్య, ఉపాధి పరంగా అన్ని రంగాలలో చైతన్య పరిచేల కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

- హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ మంగళపల్లి హుస్సేన్



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) మార్చి 8:** ప్రపంచాన్ని ముందుకు నడిపిస్తున్న మహిళలు అన్ని రంగాల్లో మరింతగా రాణించాలని హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ మంగళపల్లి హుస్సేన్ పిలుపునిచ్చారు. హ్యూమన్ రైట్స్,సోషల్ జస్టిస్ సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళా సంఘం ప్రతినిధులను శాలువాలతో సత్కరించారు.ఈ సందర్భంగా హుస్సేన్ మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా రాణిస్తున్నారని గుర్తుచేశారు. పలు విభాగాల్లో మహిళలు నైపుణ్యాలను ప్రదర్శించడంతోపాటు తమ ఆదిపత్యాన్ని ప్రదర్శించే స్థాయికి చేరుకున్నారని కొనియాడారు. అదేస్థాయిలో సేవలు అందిస్తున్నారని తెలిపారు. మహిళలు ఇంటిని చక్కదిద్దుకుంటూనే అన్ని రంగాల్లో రాణిస్తున్నారని గుర్తు చేశారు.ప్రతీ మహిళ అన్నివిధాలుగా ఆలోచించి ముందడుగు వేయాలని, దాంతో సత్ఫలితాలు సాధించడం సులభమవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు, వెంకటాపురం సేవ ట్రస్ట్ నిర్వాహకులు కొండ యాకన్న గౌడ్, వీరస్వామి ప్రవీణ్ యాకయ్య, మహిళా సంఘాల ప్రతినిధులు స్రవంతి,రేణుక,సుజాత,సంధ్య, లక్ష్మి, ధనలక్ష్మి, గిరిజ, రజిత, అనంతలక్ష్మి, శ్రావణి,కవిత, ఉష,మమత, దేవేంద్ర,మదన తదితరులు పాల్గొన్నారు.

# హెచ్‌పీవీ టీకాతో బాలికలకు భరోసా

- తొర్రూర్ ఏరియా ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ పగిడిపాటి సుగుణాకర్ రాజు





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) మార్చి 8:** హెచ్ పీవీ టీకాతో బాలికల ఆరోగ్యానికి భరోసా లభిస్తుందని తొర్రూరు ఏరియా ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ పగిడిపాటి సుగుణాకర్ రాజు తెలిపారు.ఆదివారం తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో స్థానిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల కు చెందిన 1415 ఏళ్లలోపు బాలికలకు హెచ్ పివి వ్యాక్సినేషన్ ప్రారంభించారు.18 మంది బాలికలకు టీకాలు వేశారు.టీకా తీసుకున్న బాలికలకు వైద్యులు ముత్యాల గొలుసులు బహుకరించారు.మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని వైద్యులను డాక్టర్ సుగుణాకర్ రాజు, డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ సుధీర్ రెడ్డి లు శాలువాలతో సత్కరించారు.ఈ సందర్భంగా డాక్టర్ సుగుణాకర్ రాజు మాట్లాడుతూ....క్యాన్సర్ ను నివారించడమే లక్ష్యంగా తీసుకొచ్చిన ఈ హెచ్ పీవీ టీకా ఖరీదు ప్రైవేటులో భారీగానే ఉందని,వయసును బట్టి రెండు, మూడు డోసులుగా అందిస్తుండగా ఒక్క డోసు ధర సుమారు రూ.3వేలకు పైగా ఉండటంతో చాలామంది పేదలు స్వీకరించేందుకు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పుడు ప్రభుత్వం ఉచితంగా అందిస్తుండటంతో ఉపశమనం లభించినట్లయిందన్నారు.యుక్త వయసు బాలికల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ ను ఆదిలోనే కట్టడి చేసేందుకు ఈ టీకా ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి నందనాదేవి, వైద్యులు ప్రియాంక,మీరాజ్, శంకర్, మానస,ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# తొర్రూర్‌లో మార్చి 9 నుండి 14వ జాతీయస్థాయి తెలుగు నాటిక పోటీలు

- ఘనంగా ఆహ్వాన పత్రికల విడుదల చేసిన చైతన్య కళా సమాఖ్య
- ఐదు రోజుల పాటు కళా ప్రేమికులకు కనువిందు



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) మార్చి 8:** తొర్రూర్ పట్టణ సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలిచే చైతన్య కళా సమాఖ్య ఆధ్వర్యంలో ఈ ఏడాది కూడా జాతీయస్థాయి తెలుగు ఆహ్వానిత నాటిక పోటీలు అట్టహాసంగా ప్రారంభం కానున్నాయి. పట్టణంలోని గరుగు బావి వద్ద గల చైతన్య కళావేదికపై మార్చి 9 నుండి 13 వరకు ఐదు రోజుల పాటు ఈ 14వ జాతీయస్థాయి నాటిక పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు.ఈ పోటీలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలను ఆదివారం మధ్యాహ్నం సంస్థ అధ్యక్షులు మన్నూరు ఉమ అధ్యక్షతన ఘనంగా విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలుగు నాటక రంగాన్ని బతికించుకోవడానికి, కొత్త తరం కళాకారులను ప్రోత్సహించడానికి గత 13 ఏళ్లుగా ఈ పోటీలను నిరంతరాయంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సమాఖ్య అసోసియేట్ అధ్యక్షులు మంగళపల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సుంకరనేని పినాకపాణి, కోశాధికారి గడల శ్రీనివాస్, పట్నం శెట్టి శ్రీశైలం పాల్గొన్నారు. అలాగే సంస్థ ప్రతినిధులు లేగల వెంకటరెడ్డి, బుదారపు శ్రీనివాస్, మాచర్ల వెంకన్న, ఇమ్మడి రాంబాబు, పెరుమాండ్ల రవి గౌడ్, రామగిరి భాస్కరాచారీ తదితరులు పాల్గొన్నారు

# మహిళల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం








- టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) మార్చి 8:** తెలంగాణ రాష్ట్రంలో ఉన్న మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి తెలిపారు.ఆదివారం తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని వికాస్ హైస్కూల్,లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ లో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ముఖ్యఅతిథిగా హాజరైన ఝాన్సీ రెడ్డి మహిళా ఉపాధ్యాయులను సత్కరించారు. ఆయా పాఠశాల కరస్పాండెంట్ అనుమాండ్ల దేవేందర్ రెడ్డి,తాళ్ల పెల్లి రమేష్ గౌడ్ ల అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలే లక్ష్యంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని గుర్తు చేశారు. కోటిమంది మహిళలను కోటీశ్వరుని చేయడమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. అధికారం చేపట్టిన 2 రోజులకే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం,200 వందల యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500 లకే గ్యాస్ సిలిండర్, మహిళల పేరిట ఇందిరమ్మ ఇండ్లు, రూ.10 లక్షల వరకు ఆరోగ్యశ్రీ తదితర హామీలు ప్రభుత్వం నెరవేర్చిందని తెలిపారు.మహిళల సాధికారత ధ్యేయంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని, అందులో భాగంగా మహిళా శక్తి క్యాంటీన్లను తీసుకువచ్చామని తెలిపారు. స్కూల్ యూనిఫాం లు కుట్టే బాధ్యత, అమ్మ పాఠశాలలు పనులు సైతం మహిళా సంఘాలకు ప్రభుత్వం కేటాయించిందని తెలిపారు.మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని, మహిళలు సంకల్పిస్తే సాధించలేనిది ఏదీ లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సోమ రజిని రాజశేఖర్ వార్డు కౌన్సిలర్ ముద్దసాని సురేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, ఆయా పాఠశాలల డైరెక్టర్లు రేగురి వెంకన్న, కె.వి.రెడ్డి, ఎర్ర సంపత్, పాఠశాలల ప్రిన్సిపల్ లు నాగేశ్వర్, నాగరాజు,వేణుమాధవ్, అధ్యాపకులు పాల్గొన్నారు.

# మున్సిపల్‌లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

- చైర్మన్ ఆధ్వర్యంలో మహిళలకు ఘన సన్మానం
- మున్సిపల్ లో మహిళల సేవలు మరువలేనివి: చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్









**తొలి అక్షరం/కల్లూరు, మార్చి 8 :** మున్సిపల్ లో విధులు నిర్వహిస్తున్న మహిళల సేవలు మరువలేనివని చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ అన్నారు. ఆదివారం అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకల సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ ఆధ్వర్యంలో పురపాలక సంఘం కార్యాలయం నందు మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తున్న మహిళా సిబ్బందిని చైర్మన్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ మోహన్ నాయక్ మాట్లాడుతూ మహిళా మనుల గొప్పతనం, సామాజిక బాధ్యతలు, మున్సిపల్ సేవల్లో వారి సహకారం గురించి వివరించారు. మహిళలు సమాజంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారని, వారి కృషి అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్, వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి, కమిషనర్ ఎం.రామ దుర్గారెడ్డి, వార్డు మహిళా కౌన్సిలర్లు భూక్య రాంబాయి, దాసరి సుధారాణి, సయ్యద్ రేష్మ,జిల్లెల్ల స్వాతి, కిష్టంశెట్టి లక్ష్మి, ఖమ్మంపాటి రాధా, యాసా నాగమణి, మేనేజర్ నందిశెట్టి నాగేశ్వరరావు, శీలం కృష్ణారెడ్డి, ఉబ్బన రాంబాబు, మహమ్మద్ ఇస్మాయిల్, ఖమ్మంపాటి వీరస్వామి, యాసా శ్రీకాంత్, కృష్ణం శెట్టి కొండల్, వార్డు ఆఫీసర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, బిల్ కలెక్టర్లు, శానిటేషన్ సిబ్బంది, పాల్గొన్నారు.

# అల్గునూరులో 'ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక': ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి







**తొలి అక్షరం/అలుగునూర్,మార్చ్8:** క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకొని వాటిని సత్వరం పరిష్కరించాలన్నదే ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యాచరణ ఉద్దేశమని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. కరీంనగర్ నగర పాలక సంస్థ 8వ డివిజన్ పరిధిలోని అల్గునూరులో ఆదివారం 'ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక' కార్యాచరణలో భాగంగా శ్రీ లక్ష్మీ గణపతి ఆలయం వరకు గ్రావిటీ రోడ్ నిర్మాణ పనులకు, ఎర్రం లక్ష్మారెడ్డి ఇంటి వద్ద నుంచి వాగు వరకు నిర్మించబోయే డ్రైనేజీ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించేందుకు, ప్రజా సమస్యలను స్వయంగా తెలుసుకుని పరిష్కరించడమే ఈ కార్యక్రమ ఉద్దేశమన్నారు. అల్గునూరు అభివృద్ధికి ఇప్పటికే అనేక పథకాల కింద నిధులు వెచ్చించడం జరిగిందన్నారు. శుక్రవారం ఆలయానికి విచ్చేసిన కరీంనగర్ కార్పొరేషన్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ దృష్టికి రోడ్డు సమస్యను తీసుకు రాగా, వెంటనే మట్టి రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకోవడం ముదావహమని ఆయన పేర్కొన్నారు. అల్గునూరులో జటిలంగా మారిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్య కూడా త్వరలోనే తీరనున్నదని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, కార్పొరేటర్ కాల్వ మల్లేశం, డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు తమ్మనవేణి రమేశ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ఇంచార్జ్ గోపు మల్లారెడ్డి, ఆలయ చైర్మన్ కంది అశోక్ రెడ్డి,పార్టీ నాయకులు కంది లక్ష్మీనారాయణ రెడ్డి, సింగిరెడ్డి స్వామి రెడ్డి ఎస్ శ్రీనివాస్, కుంబాల లింగయ్య, అనోహర్, పడాల రమేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం మెండే రాధ - పోచయ్య దంపతులు నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ మున్సిపల్ కమిషనర్, సుడా చైర్మన్ లతో కలిసి పాల్గొన్నారు.

# ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా ఎంపీఓ అవగాహన కార్యక్రమం

- మండల పంచాయతీ అధికారి కొండపల్లి శ్రీదేవికి ఘన సన్మానం



**తొలి అక్షరం/ఖమ్మం మార్చి 8:** ఖమ్మం రూరల్ మండలం ఆరెంపుల గ్రామంలోఅంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మండల పంచాయతీ అధికారిని కొండపల్లి శ్రీదేవి మరియు వార్డ్ మెంబర్లను, అంగన్వాడీలను, ఆశ వర్కర్లను,గ్రామ సమైక్యలను,గ్రామ దీపికలను,పారిశుద్ధ్య కార్మికులను రూరల్ మండలం మాజీ సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు బండి జగదీష్, సర్పంచ్ బండి సతీష్, ఉప సర్పంచ్ షేక్ దావూద్, పంచాయతీ కార్యదర్శి కిరణ్ కుమార్ ,వార్డు మెంబర్లు చింతమల్ల సుధీర్, కందుల భాస్కర్,గుండె తిరుపయ్య గ్రామ పెద్దలు పప్పుల వెంకటరమణ,బండి రవి, జర్నలిస్టు వేణుగోపాల్ తదితరులు ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం ఎం.పి.ఓ శ్రీదేవి గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో చెత్తను వేరుచేయటంపై అవగాహన కల్పిస్తూ వారితోపాటు వీధులను శుభ్రపరిచి ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో గ్రామస్థులు అందరూ భాగస్వాములు కావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ డబ్ల్యూ ఎస్ ఎ ఈ,వార్డు మెంబర్లు విజయ,తంగెళ్లపల్లి నారాయణమ్మ,అరికట్ల జ్యోతి, గ్రామ దీపిక విజయ, కోడిరెక్క విజేత,అంగన్వాడీ భాగ్యలక్ష్మి, ఆశా వర్కర్లు తిరపమ్మ,సుజాత,పారిశుధ్య కార్మికులు ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా దినోత్సవం సందర్భంగా 111 మంది మహిళా ప్రతినిధులకు సన్మానం



**తొలి అక్షరం/పీలేరు మార్చి 8 :** స్థానికంగా ఉన్న హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్ పీలేరు శాఖ ఆధ్వర్యంలో ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్లాంట్ ఇన్‌చార్జ్ పి. శివశంకరయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా హెరిటేజ్ సంస్థకు అనుబంధంగా పాల సేకరణ కార్యక్రమాల్లో పనిచేస్తున్న 111 మంది మహిళా ప్రతినిధులను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాట్లాడిన ప్లాంట్ ఇన్‌చార్జ్ పి. శివశంకరయ్య మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉండటం సమాజ అభివృద్ధికి ఎంతో అవసరమని అన్నారు. పాల సేకరణ కార్యకలాపాల్లో మహిళలు కీలక పాత్ర పోషిస్తూ సంస్థ అభివృద్ధికి తోడ్పడుతున్నారని ఆయన అభినందించారు. మహిళా రిజర్వేషన్ విషయానికి వస్తే దేశంలో 33 శాతం రిజర్వేషన్ అమలులో ఉన్నప్పటికీ, హెరిటేజ్ సంస్థలో మహిళలకు 44 శాతం ప్రాతినిధ్యం కల్పిస్తూ మహిళా సాధికారత దిశగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. మహిళా ప్రతినిధులు కూడా ఈ సందర్భంగా తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. హెరిటేజ్ సంస్థ తమకు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ ఆర్థికంగా బలపడేందుకు సహకరిస్తోందని తెలిపారు. సంస్థతో అనుబంధంగా ఉండటం తమకు గర్వకారణమని పేర్కొన్నారు. అదేవిధంగా హెరిటేజ్ సంస్థ రైతుల సంక్షేమం కోసం పలు కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సమయానికి పాల చెల్లింపులు, పశువుల కోసం ఫీడ్ మరియు ఎం.ఎం.సరఫరా, వెటర్నరీ సేవలు, పశువుల ఆరోగ్య శిబిరాలు, పశువుల కొనుగోలుకు ఫైనాన్స్ లోన్లు, కాటిల్ ఇన్సూరెన్స్, రైతుల కోసం జి.పి.ఏ వంటి సంక్షేమ కార్యక్రమాలను మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని కోరారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని పాల సేకరణ మహిళా ప్రతినిధుల చేతుల మీదుగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం హెరిటేజ్ స్వీట్స్‌ను అందరికీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పశువైద్యులు డాక్టర్ స్వరణ్ రాజ్, హెరిటేజ్ పాల సేకరణ మహిళా ప్రతినిధులు, హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్ పీలేరు శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళా పోలీసుల సేవలు ప్రశంసనీయం: కర్నూలు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా





**తొలి అక్షరం/కర్నూలు మార్చి 8 :-** మహిళా పోలీసులు సమాజ భద్రతలో కీలక పాత్ర పోషిస్తున్నారన్నారని వారి సేవలను అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా కొనియాడారు. ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూఅమ్మలేనిదే సృష్టి లేదన్నారు. భారతదేశం వసుదైవ కుటుంబం అనే భావనతో ముందుకు సాగుతుందని, అందరూ కలిసి మెలిసి మంచి సమాజ నిర్మాణానికి కృషి చేయాలన్నారు. మహిళల భద్రత కు మరియు శాంతి భద్రతల పరిరక్షణలో వారి సేవలు ఎంతో ప్రశంసనీయమన్నారు. ఉత్సాహంతో పని చేస్తూ ప్రజలకు మంచి సేవలందించాలని సూచించారు. పోలీసు శాఖలో విధులు నిర్వహిస్తూ విధుల్లోనే కాకుండా క్రీడలలో కూడా మహిళలకు స్ఫూర్తిగా రాణిస్తున్న ఆర్ ఎస్సై కల్పన గారిని అడిషనల్ ఎస్పీ శాలువ, మెమోంటోతో ప్రత్యేకంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ ఎఓ విజయలక్ష్మీ, డిటిఆర్బి సిఐ ఆదిలక్ష్మీ, ఆర్ ఐ నారాయణ, మహిళా ఆర్ ఎస్సైలు కల్పన, మహాలక్ష్మీ, మహిళా పోలీసు సిబ్బంది శక్తి టీం, మహిళా హోంగార్డు సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళలు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి



**తొలి అక్షరం/ప్రొద్దుటూరు మార్చి 8:** మహిళలు కుటుంబ సభ్యుల ఆరోగ్యం సంక్షేమమే కాదు తమ ఆరోగ్యం పట్ల కూడా శ్రద్ధ వహించాలని డిజిఓ డాక్టర్ జ్యోతి విద్యార్థి చేశారు. ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక ఎన్జీవో హోంలో ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ ప్రొద్దుటూరు శాఖ నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకలలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత ఆధునిక సమాజంలో కూడా స్త్రీ పురుష సమానత్వం పూర్తిగా రావడం లేదని, స్రీ పురుష నిష్పత్తి కూడా సమానంగా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో ఆడపిల్లలకు భద్రత కరువైందన్నారు. ఇంకా ఆడపిల్లల పట్ల చిన్న చూపు చూడటం బాధాకరమన్నారు. ప్రతి ఆడవారి విజయం వెనుక తండ్రి లేదా సోదరుడు లేదా భర్త ప్రోత్సాహం తప్పనిసరిగా వుంటుందని, అలా ప్రోత్సహించే వారికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం మనదేశ రాష్ట్రపతి ఒక మహిళ అని గర్వంగా తెలిపారు. అంతేకాక సమాజంలో ప్రస్తుతం స్త్రీ లు కూడా అన్ని రంగాలలో పురుషులకు సమానంగా రాణిస్తున్నారని వివరించారు. మహిళలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలని, మహిళలు పోషకాహారం తీసుకోవాలని, చిన్న ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా డాక్టర్ సలహా పొందాలని, వ్యాయామం, వాకింగ్, యోగా, మెడిటేషన్ చేయాలని సూచించారు. ఏపీ ఎన్జీజీవోస్ అసోసియేషన్ ప్రొద్దుటూరు ప్రెసిడెంట్ రామ సుబ్బయ్య మాట్లాడుతూ ఒక స్త్రీ మహిళలకు ఓటు హక్కు, పని దినాల తగ్గింపు కోసం చేసిన పోరాటం ఫలితంగానే నేటి ఈ మహిళా దినోత్సవ వేడుకలు సాధ్యమయ్యాయని వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అతిథులను, మహిళా విలేకరి జ్యోతికను ఘనంగా సన్మానించారు. ఏపీ ఎన్జీజీవోస్ అసోసియేషన్ ప్రొద్దుటూరు కార్యదర్శి ప్రమీల, మహిళా వింగ్ అధ్యక్షురాలు అరుణాదేవి, కన్వీనర్ విజయేశ్వరీ, వైస్ ప్రెసిడెంట్ సంధ్యా రాణి,, జాయింట్ సెక్రటరీ సుజాత, సభ్యులు పాల్గొన్నారు.

# మహిళల పట్ల వివక్షత విడనాడాలి








**- మహిళలు అన్ని రంగాలలో రాణించగలరు**

**- పురుషుల సహకారం ఉంటే మహిళలు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారు**

**- ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ**

**తొలి అక్షరం/ఖమ్మం మార్చి 8 :** మహిళలు అని రంగాల్లో అభివృద్ధి సాధించాలి అంటే పురుషుల సహకారం ఎంతో అవసరమని, సమాన అవకాశాలు కల్పిస్తే అద్భుతాలు సృష్టిస్తారని ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ అన్నారు. స్థానిక పెన్షనర్స్ భవన్లో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ దుర్గాదేవి అధ్యక్షతన ఆదివారం జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జరిగిన మహిళా సదస్సులో వారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. తాను నగర మేయర్ గా ఈ స్థానంలో ఉన్నాను అంటే తన భర్త సహకారమే అని, స్త్రీలందరూ విజయం సాధించాలి అంటే పురుష సహకారం ఉండాలని, సమాన అవకాశాల ద్వారా అన్ని సాధ్యమవుతాయని ఆమె అన్నారు. ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ శోభా దేవి మాట్లాడుతూ... మహిళలు ఆరోగ్యం పట్ల అన్ని జాగ్రత్తలు తీసుకుంటే కుటుంబం బాగుంటుందని తద్వారా సమాజమే బాగుపడుతుందని అన్నారు. నేడు సమాజంలో జరుగుతున్న మూఢనమ్మకాలు అనేక రకాల రుగ్మతలకు వ్యతిరేకంగా చైతన్యవంతమైన పాత్రను నిర్వహించాలని మహిళలకు పిలుపునిచ్చారు. అనంతరం జిల్లాలోని వివిధ మండలాల నుండి వచ్చేసిన సీనియర్ పెన్షనర్స్ ను ఘనంగా సన్మానించారు. అనంతరం జిల్లా కమిటీ బాధ్యతలు అందరూ కలిసి నగర మేయర్ ను, డాక్టర్ శోభాదేవిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి ఎం. సుబ్బయ్య, తాళ్ళూరి వేణు గోపాల్, రాష్ట్ర కార్యదర్శి డి వెంకటేశ్వర్లు, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి సుగుణ రాజేంద్రన్ తో పాటు జిల్లా నాయకులు ఆర్. వెంకట్ నారాయణ, ఎస్ పూర్ణ చంద్రరావు, సాంబశివరావు, జనార్ధన్, కాజా, మైను ద్దీన్, పి. జానయ్య, బి ఉపేందర్ రావ్, సి బాబురావు తోపాటుజిల్లాలోని 14యూనిట్ల బాధ్యులు పాల్గొన్నారు.

# మహిళల రక్షణకు వన్ స్టాప్ సెంటర్ సేవలు: ఆదోని సబ్ కలెక్టర్ (ఇంచార్జి) అజయ్ కుమార్

**తొలి అక్షరం/ఆదోని మార్చి 8:** ఆదోని పరిసర ప్రాంతాల్లో మహిళలపై జరుగుతున్న హింసాత్మక ఘటనలకు గురైన బాధితులకు తక్షణ సహాయం అందించేందుకు వన్ స్టాప్ సెంటర్ ద్వారా సమగ్ర సేవలు అందించబడుతున్నాయి. కుటుంబంలో, సమాజంలో, కార్యాలయాల్లో లేదా ఇతర ప్రజా మరియు వ్యక్తిగత ప్రదేశాల్లో హింసకు గురైన మహిళలకు ఒకే చోట అవసరమైన సహాయం అందించడమే ఈ కేంద్రం ముఖ్య ఉద్దేశం అని ఆదోని సబ్ కలెక్టర్ అజయ్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం ఆదోని ప్రభుత్వం జనరల్ హాస్పిటల్ లో శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వన్ స్టాప్ సెంటర్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి అనంతరం అధికారులతో కలసి మహిళలకు అత్యవసర సహాయం అందించే ఉమెన్ హెల్ప్ లైన్ - 181 మరియు పిల్లల రక్షణ కోసం ఏర్పాటు చేసిన చైల్డ్ హెల్ప్ లైన్ 1098 సేవలకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ వన్ స్టాప్ సెంటర్ ద్వారా మహిళలపై జరిగే అన్ని రకాల హింసకు వ్యతిరేకంగా పోరాడేందుకు తక్షణ, అత్యవసర మరియు ఇతర అవసరమైన సేవలు అందుబాటులో ఉంచబడతాయని తెలిపారు. ఈ కేంద్రం ద్వారా అత్యవసర స్పందన మరియు రక్షణ సేవలు, వైద్య సహాయం, మహిళలు ఎఫ్.ఐ. ఆర్/ ఎన్.సి.ఆర్/ డి.ఐ. ఆర్ నమోదు చేయడంలో




సహాయం, మానసిక-సామాజిక కౌన్సెలింగ్, న్యాయ సహాయం, అవసరమైన వారికి ఆశ్రయం, అలాగే వీడియో కాన్ఫరెన్సింగ్ సౌకర్యం వంటి సేవలు అందించబడుతున్నాయి. వన్ స్టాప్ సెంటర్ సేవలు 18 సంవత్సరాల లోపు బాలికలు సహా అన్ని మహిళలకు అందుబాటులో ఉంటాయి. కులం, మతం, వర్గం, ప్రాంతం, లైంగిక అభిరుచి లేదా వివాహ స్థితి వంటి భేదాలు లేకుండా హింసకు గురైన మహిళలు ఈ సేవలను పొందవచ్చు అని తెలిపారు.

ఈ సందర్భంగా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ విజయ..మాట్లాడుతూ, కర్నూలు జిల్లాలో రెండవ వన్ స్టాప్ సెంటర్ ను ఆదోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇప్పటికే మొదటి వన్ స్టాప్ సెంటర్ కర్నూలులో పనిచేస్తున్నదని పేర్కొన్నారు. ఈ సెంటర్ యొక్క ప్రధాన ఉద్దేశ్యం 0 నుంచి 65 సంవత్సరాల మధ్య వయస్సు గల హింసకు గురైన మహిళలకు పునరావాసం, న్యాయ సహాయం, వైద్య సేవలు, పోలీసు సహాయం వంటి అన్ని అవసరమైన సేవలను ఒకే చోట అందించడం అని వివరించారు. బాధిత మహిళలకు తక్షణ సహాయం అందించి వారి సమస్యలకు త్వరితగతిన పరిష్కారం కల్పించే విధంగా ఈ కేంద్రం పనిచేస్తుందని తెలిపారు. ఈ సదుపాయాలపై సమాజంలో విస్తృతంగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని సూచించారు. అలాగే హింసకు గురైన మహిళలు 181 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేయాలని, పిల్లలకు సంబంధించిన సమస్యల కోసం చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కు సంప్రదిస్తే సంబంధిత సిబ్బంది వారి వద్దకు చేరుకుని అవసరమైన వైద్య మరియు ఇతర సహాయ సేవలు అందిస్తారని తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి గారు వర్చువల్ విధానంలో రాష్ట్రవ్యాప్తంగా 10 వన్ స్టాప్ కేంద్రాలను ప్రారంభించారు. అందులో కర్నూలు జిల్లా ఆదోని లో ఏర్పాటు చేసిన వన్ స్టాప్ సెంటర్ కూడా ఒకటిగా ప్రారంభించబడింది. ఈ సందర్భంగా మహిళల సాధికారత, సంక్షేమం మరియు భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పలు సంక్షేమ కార్యక్రమాలపై ముఖ్యమంత్రి ఇచ్చిన సందేశాన్ని ఆదోని సబ్ కలెక్టర్ (ఇంచార్జి) వారి ఆధ్వర్యంలో మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది కలిసి వీక్షించారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళలకు అత్యవసర సహాయం, న్యాయ సహాయం, వైద్య సేవలు, కౌన్సెలింగ్ వంటి సేవలను ఒకే కేంద్రం ద్వారా అందించడమే వన్ స్టాప్ సెంటర్ ముఖ్య ఉద్దేశమని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ ఢిల్లీశ్వరి, హాస్పిటల్స్ సూపరిడెంట్ యం.నాగరాజు శిశు సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**- హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ మంగళపల్లి హుస్సేన్**



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి (పి. సైదులు),మార్చి8:** ప్రపంచ గమనాన్ని నిర్దేశిస్తున్న మహిళలు అన్ని రంగాల్లో మరింతగా రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ మంగళపల్లి హుస్సేన్ పిలుపునిచ్చారు. ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని, హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సంస్థ ఆధ్వర్యంలో డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మహిళా సంఘాల ప్రతినిధులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ హుస్సేన్ మాట్లాడుతూ.. ప్రస్తుత పోటీ ప్రపంచంలో మహిళలు పురుషులతో సమానంగా రాణిస్తున్నారని కొనియాడారు. కేవలం సమానత్వమే కాకుండా, పలు కీలక విభాగాల్లో తమదైన ముద్ర వేస్తూ ఆధిపత్యాన్ని ప్రదర్శించే స్థాయికి చేరుకోవడం గర్వకారణమన్నారు. ఇంటి బాధ్యతలను సమర్థ వంతంగా నిర్వహిస్తూనే, వృత్తిపరమైన రంగాల్లో అద్భుత మైన సేవలు అందిస్తున్నారని ప్రశంసించారు.

ప్రతి మహిళా ఆలోచనా దృక్పథంతో ముందడుగు వేస్తే సత్ఫలితాలు సాధించడం సులభమవుతుందని ఆయన పేర్కొన్నారు. జిల్లా కమిటీ సభ్యులు, వెంకటాపురం సేవ ట్రస్ట్ నిర్వాహకులు కొండ యాకన్న గౌడ్, వీరస్వామి, ప్రవీణ్, యాకయ్య పాల్గొన్నారు.

అలాగే మహిళా సంఘాల ప్రతినిధులు స్రవంతి, రేణుక, సుజాత, సంధ్య, లక్ష్మి, ధనలక్ష్మి, గిరిజ, రజిత, అనంతలక్ష్మి, శ్రావణి, కవిత, ఉష, మమత, దేవేంద్ర, మదన తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శోభిత నేచురల్ బ్యూటీ సీక్రెట్



గ్లామర్ ప్రపంచంలో మెరిసిపోయే తారలు అనగానే మనకు రకరకాల బ్యూటీ ప్రొడక్ట్స్ గుర్తుకొస్తాయి. కానీ, 'లవ్ సితార' నటి శోభిత ధూళిపాళ శైలి వేరు. ఆమె తన అందాన్ని కాపాడుకోవడానికి అమ్మమ్మల కాలం నాటి చిట్కాలను నమ్ముతారు. తాజాగా ఒక ఇంటర్వ్యూలో ఆమె పంచుకున్న తన 'మార్నింగ్ రిచువల్' (ఉదయపు అలవాట్లు) ఇప్పుడు నెటిజన్లను ఆకట్టుకుంటున్నాయి. **నెయ్యి, కొబ్బరినూనె.. ఇదే నా మ్యాజిక్!** శోభిత తన రోజు వారీ సౌందర్య రక్షణలో ప్రకృతి సిద్ధమైన పదార్థాలకే పెద్దపీట వేస్తారు. **లిప్‌కేర్:** పెదవుల తేమ కోసం ఆమె రోజూ ఉదయాన్నే నెయ్యి రాసుకుంటారు. ఇది పెదవులను మృదువుగా ఉంచుతుందని ఆమె నమ్మకం. **జుట్టు కోసం:** జుట్టు చిక్కు పడకుండా ఉండేందుకు ఆమె ఒక చిన్న ట్రిక్ పాటిస్తారు. కొబ్బరినూనెను కొద్దిగా నీటితో కలిపి స్ప్రేలాగా ఉపయోగిస్తారు. ఇది జుట్టుకు మంచి షైనింగ్ ఇస్తుంది. **చర్మం కోసం:** స్కిన్ రాషెస్, డ్రైనెస్ వంటి ఏ సమస్యకైనా ఆమె కొబ్బరి నూనెనే బెస్ట్ రెమెడీగా భావిస్తారు. **నిపుణులు ఏమంటున్నారు?** శోభిత పాటించే ఈ పద్ధతులపై చర్మవ్యాధి నిపుణులు డాక్టర్ శ్వేతా నఖ్వా మాట్లాడుతూ.. నెయ్యిలో ఉండే ఫ్యాటీ యాసిడ్స్, విటమిన్-ఎ చర్మాన్ని రిపేర్ చేయడానికి తోడ్పతాయని చెప్పారు. అలాగే కొబ్బరినూనె ఇతర నూనెల కంటే జుట్టు లోపలి వరకు చొచ్చుకుపోయే గుణాన్ని కలిగి ఉంటుంది. ఇది జుట్టు చిట్లిపోకుండా చూస్తుందని డాక్టర్ శ్వేత చెప్పారు. "ఇది ప్రొటీన్ నష్టాన్ని తగ్గిస్తుంది. పొడిబారకుండా సాయపడుతుంది. ప్రీవాష్ ట్రీట్‌మెంట్‌లా బాగా పనిచేస్తుంది" అని వివరించారు. అయితే, జుట్టు రాలడం అనేది హార్మోన్ల సమస్యల వల్ల వస్తే మాత్రం కేవలం నూనెతో తగ్గదని, దానికి సరైన చికిత్స అవసరమని చెప్పారు. **మెరిసే చర్మం కోసం మరికొన్ని టిప్స్** కేవలం పైన రాసే నూనెలతోనే కాకుండా చర్మం లోపలి నుంచి ఆరోగ్యంగా ఉండాలంటే ఇవి తప్పనిసరి. **హైడ్రేషన్:** తగినంత నీరు తాగడం వల్ల చర్మం తాజాగా కనిపిస్తుంది. అయితే కేవలం నీరు తాగడం వల్లే మొటిమలు, మచ్చలు తగ్గిపోవని గుర్తుంచుకోవాలి. **నిద్ర, ఆహారం:** కంటి నిండా నిద్ర, పోషకాహారం చర్మం మెరవడంలో కీలక పాత్ర పోషిస్తాయి. **జాగ్రత్త:** సహజమైన పదార్థాలే కదా అని అందరూ అన్నింటినీ వాడకూడదు. కొందరికి నూనెల వల్ల అలర్జీలు వచ్చే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా చుండ్రు, సెన్సిటివ్ స్కిన్ ఉన్న వారు జాగ్రత్తగా ఉండాలి.

# భయం లేకపోతే నిజాయితీగా సినిమా చేయలేం



రివార్డులతోపాటు అవార్డులు కూడా దక్కడం చెప్పలేనంత ఆనందంగా ఉంది. నా 'భగవంత్ కేసరి'కి గత ఏడాది నేషనల్ అవార్డుతోపాటు గద్దర్ అవార్డు కూడా వచ్చింది. ఇప్పుడు వెంటనే 'సంక్రాంతికి వస్తున్నాం'కి కూడా అవార్డ్ దక్కడంతో దర్శకుడిగా నా బాధ్యత మరింత పెరిగినట్టైంది. 'సంక్రాంతికి వస్తున్నాం' నా కెరీర్‌లోనే ప్రత్యేకమైన సినిమా. వినోదాత్మక చిత్రమే అయినా.. కాస్తంత డిఫరెంట్‌గా ట్రై చేశాను. 'భగవంత్ కేసరి' లాంటి సీరియస్ డ్రామా తర్వాత చేసిన ఈ కామెడీ థ్రిల్లర్ బాక్సాఫీస్ వద్ద రికార్డుల్ని క్రియేట్ చేసింది. ప్రతి విజయం ఎనర్జీని పెంచుతుంది. అదే నన్ను ముందుకు తీసుకెళ్తుంది. అలాగే భయం కూడా ఉంటుంది. అది లేకపోతే నిజాయితీగా సినిమా చేయలేం. వెంకటేశ్‌తో నేను చేసిన సినిమాలన్నీ విజయాలను అందుకున్నాయి. ఇప్పుడు ఆయనతో మరో సినిమా చేస్తున్నా. ఇది కొంచెం కాంప్లికేటెడ్ స్క్రిప్ట్. అందుకే సమయం కూడా కాస్త ఎక్కువే తీసుకుంటున్నా. ఇప్పటివరకూ వచ్చిన నా సినిమాలన్నింటికంటే ఈ సినిమా డిఫరెంట్‌గా ఉంటుంది. 'పటాస్' తర్వాత కల్యాణ్‌రామ్‌తో చేస్తున్నా. ఇది చాలా ఇంట్రస్టింగ్ కొలాబరేషన్. జూన్ నుంచి షూటింగ్ మొదలుపెట్టి, నవంబర్‌లో పూర్తి చేసి, సంక్రాంతికి రిలీజ్ చేస్తాం.



# సల్మాన్‌ఖాన్‌కి జోడీగా?

దక్షిణాదిన అగ్రస్థానంలో ఉన్న కథానాయిక ఎవరంటే.. 'నయనతార' అని టక్కున చెప్పేస్తారు. పారితోషికం పరంగా కూడా నయనే నంబర్ వన్. ప్రస్తుతం ఆ భాష, ఈ భాష అని లేకుండా, అన్ని భాషల్లోనూ సినిమాలు చేస్తూ సత్తా చాటుతున్నది నయనతార. మెగాస్టార్‌తో ఆమె రీసెంట్ హిట్ 'మన శంకర వరప్రసాద్‌గారు' టాలీవుడ్ రీజనల్ సినిమాల్లో నంబర్‌వన్ హిట్‌గా నిలిచింది. ప్రస్తుతం బాలకృష్ణ 'NBK 111'లో కథానాయికగా నటిస్తున్నది నయనతార. ఇక తమిళంలో అయితే.. ఆమె చేతిలో చాలా సినిమాలున్నాయి. ఇదిలావుంటే.. రీసెంట్‌గా ఓ బాలీవుడ్ సినిమాకు నయన్ సైన్ చేసినట్టు విశ్వసనీయంగా తెలిసింది. బాలీవుడ్ సూపర్‌స్టార్ సల్మాన్‌ఖాన్ హీరోగా రూపొందనున్న ఈ ప్రతిష్టాత్మక చిత్రానికి టాలీవుడ్ డైరెక్టర్ పైడిపల్లి వంశీ దర్శకుడు. దిల్‌రాజు నిర్మిస్తారట. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలోనే రానున్నది. ఇక నయన్ నటించిన తమిళ చిత్రం 'ముక్తీ అమ్మన్' సమ్మర్‌లో విడుదల కానుంది.



# అరుదైన రికార్డులతో ఆగమనం

అగ్రనటుడు మహేశ్‌బాబు, అగ్ర దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి కాంబినేషన్‌లో రూపొందుతున్న 'వారణాసి' సినిమాపై ఉన్నంత క్రేజ్ మరే సినిమాపై లేదన్నది నిజం. కేవలం టైటిల్ గ్లింప్స్‌తోనే కథ, దాని స్థాయిని ప్రేక్షకులకి పరిచయం చేసి, సినిమాపై అంచనాలను ఆకాశంలో కూర్చోబెట్టారు రాజమౌళి. ఈ ఫాంటసీ, మైథలాజికల్ మూవీలోని ఓ ఎపిసోడ్‌లో మహేష్ శ్రీరాముడిగా కనిపించనున్న విషయం తెలిసిందే. 120 పైచిలుకు దేశాల్లో వచ్చే ఏడాది ఏప్రిల్ 7న ఈ సినిమాను విడుదల చేసేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు. దీంతో అత్యధిక దేశాల్లో విడుదలైన భారతీయ సినిమాగా 'వారణాసి' రికార్డ్ సృష్టించనున్నది. ఇదిలావుంటే.. ఈ సినిమాపై ఉన్న క్రేజ్‌ని దృష్టిలో పెట్టుకొనే ఓ ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ సంస్థ భారతీయ భాషలకు సంబంధించి ఓవర్సీస్ హక్కులకు గాను రూ.160 కోట్లు ఆఫర్ చేసినట్టు సినీవర్గాల్లో టాక్ వినిపిస్తున్నది. అయితే.. ఈ విషయంపై అధికారిక ప్రకటన రావాల్సివుంది. ఒకవేళ ఇదే నిజమైతే.. ఓవర్సీస్ రైట్స్‌లోనూ ఇన్ని కోట్లతో అమ్ముడుబోయిన తొలి ఇండియన్ సినిమాగా 'వారణాసి' నిలుస్తుంది. విడుదలకు ముందే రేర్ రికార్డులను సృష్టిస్తున్న ఈ సినిమా, ఇక విడుదలయ్యాక, ఎన్ని రికార్డులను బద్దలు చేస్తుందో చూడాలి.

# దర్శకుల సంఘం అధ్యక్షుడిగా వీఎన్ ఆదిత్య



తెలుగు సినీదర్శకుల సంఘం ఎన్నికలు ఆదివారం హైదరాబాద్‌లో జరిగాయి. వీఎన్ ఆదిత్య, సాయిరాజేష్ ప్యానల్, వీరశంకర్ ప్యానల్, మద్దినేని రమేష్, కస్తూరి శ్రీనివాస్ ప్యానల్ ఈ ఎన్నికల్లో తలపడగా.. వీఎన్ ఆదిత్య ప్యానల్ ఘన విజయాన్ని సాధించింది. నూతన అధ్యక్షుడిగా వీఎన్ ఆదిత్య ఎంపికయ్యారు. వి.సముద్ర, జర్నలిస్ట్ ప్రభు, ఎస్వీ భాస్కర్‌రెడ్డి ఉపాధ్యక్షులుగా ఎంపిక కాగా, ప్రధాన కార్యదర్శిగా పెండ్యాల రామారావు, కోశాధికారిగా దర్శకుడు సాయిరాజేష్ ఎన్నికయ్యారు. ఫలితాల అనంతరం నూతన అధ్యక్షుడు వీఎన్ ఆదిత్య మాట్లాడుతూ 'దర్శకుల సంఘం అధ్యక్షునిగా నన్ను ఎంచుకున్న సభ్యులందరికీ కృతజ్ఞతలు. మా ప్యానల్‌లో 18మంది పోటీ చేస్తే, 16మంది గెలవడం ఆనందంగా ఉంది. చేసిన వాగ్దానాలన్నింటినీ అమలు చేస్తాం. అసోసియేషన్ సభ్యుల ఆరోగ్య భద్రతే ఈ నూతన కమిటీ ప్రధాన కర్తవ్యం' అని చెప్పారు. ఎన్నికైన అభ్యర్థులను పలువురు సినీ ప్రముఖులు అభినందించారు. ఈ కమిటీ రెండేళ్ల పాటు కొనసాగుతుంది.

# తను నమ్మేది తుపాకీని కాదు.. చట్టాన్ని..



సంయుక్త మీనన్ ప్రధాన పాత్రలో రూపొందుతున్న హీరోయిన్ ఓరియెంటెడ్ యాక్షన్ డ్రామా 'ది బ్లాక్ గోల్డ్'. యోగేష్ కెఎంసి దర్శకుడు. మాగంటి పిక్చర్స్‌తో కలిసి హాస్య మూవీస్ అధినేత రాజేష్ దండా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమా చిత్రీకరణ తుదిదశలో ఉంది. చివరి షెడ్యూల్‌ని త్వరలో ప్రారంభించనున్నారు. ఈ సమ్మర్‌లోనే సినిమా విడుదల కానుంది. ఆదివారం మహిళాదినోత్సవం సందర్భంగా ఈ సినిమా నుంచి ఓ పవర్‌ఫుల్ పోస్టర్‌ని మేకర్స్ విడుదల చేశారు. ప్రమాదకరమైన ఓ మైనింగ్ ప్రాంతం మధ్యలో ముఖంపై దుమ్ము, శరీరంపై గాయాలతో రైఫిల్‌ని పట్టుకొని ఉన్న సంయుక్తని ఈ పోస్టర్‌లో చూడొచ్చు. కథలోని కఠిన పరిస్థితులను ప్రతిబింబించేలా ఈ పోస్టర్‌ని మేకర్స్ డిజైన్ చేశారు. She believes in the law, not the Gun! అనే ఆసక్తికరమైన ట్యాగ్ కథపై క్యూరియాసిటీని పెంచుతున్నది. ఇంటెన్స్ యాక్షన్ సన్నివేశాలతో రూపొందుతున్న ఈ చిత్రంలో మురళీశర్మ, రావురమేశ్, నాజర్, మనీష్ వాధ్వా, రాంకీ, రవీంద్ర విజయ్, అడుకాలం నరేన్, బీవీఎస్ రవి ఇతర పాత్రధారులు. ఈ చిత్రానికి కథ, మాటలు: యోగేష్ కేఎంసీ, ప్రసాద్‌నాయుడు, కెమెరా: ఎ.వసంత్, సంగీతం: సామ్ సిఎస్